

2లో

రామయ్య చెంతకు అంజన్న మాలధారణ భక్తులు


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 11, మే 2026 | 16 పేజీలు


## కొత్త లేబర్ కోడ్స్‌తో సింగరేణిలో

# కలకలం

**కార్మిక హక్కులపై కేంద్రం కొత్త చట్టాలు**

**యూనియన్ల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనలు**



భూపాలపల్లి, ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో పెద్ద మార్పులకు దారితీసే నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య కోడ్‌ల రూపంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలు అమలులోకి వస్తే, సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ముఖ్యంగా కార్మిక సంఘాల పాత్ర, సమ్మెల హక్కు, పని గంటలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ఇప్పటికే కార్మిక వర్గాల్లో చర్చ మొదలైంది.

2లో

గోదావరిలో మునిగి ఇద్దరు

## యువకులు మృతి

**గ్రామంలో విషాదఛాయలు..**
**ప్రాణాలు తీసిన ఈత సరదా**

2 లో





ప్రభాతవార్త ఏటూర్ నాగారం : గోదావరి నదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది . మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం మండ లం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ నరేష్, సంపత్, రొయ్యూరు గ్రామానికి చెందిన జిట్టా విశ్వవర్ధన్ వయస్సు 19 సంవత్స రాలు ముగ్గురు యువకులు సరదాగా ఈత కొట్టేందుకు గోదావరి నదిలో ఆదివారం దిగగా విశ్వవర్ధన్ నది ప్రవాహంలో చిక్కు కోగా కాపాడేందుకు నరేష్ ప్రయత్నించగా ఇద్దరూ నీట మునిగి చనిపోయారని సంపత్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నట్లు తెలిపారు.




పూర్తయిన స్వీయ గణన.. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం నేటి నుండి జూన్ 9 వరకు కొనసాగనున్న ఇళ్ళ గణన

సిబ్బందికి మూడు విడతల్లో పూర్తయిన శిక్షణ. పోర్టల్‌లో వివరాల నమోదు

## ఇళ్ల గణనకు

# అంతా సిద్ధం

2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: జన గణనకు సంబంధించి స్వీయ గణన పూర్తయింది. ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయ గణన మే 10వ తేదీతో ముగిసింది. 15 రోజులపాటు కొనసాగిన స్వీయ గణనలో కొందరు ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకున్నారు. 33 ప్రశ్నలకు సంబంధించి వివరాలను నమోదు చేశారు. ఇక స్వీయ గణన ముగియడంతో ఇళ్ళ గణన నేటి నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానుంది. జిల్లాల్లో గృహాల గణన చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం చేపట్టి మూడు విడతల్లో శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాలు అన్ని మండలాల్లో ముగిశాయి. నేడు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి వివరాలను నమోదు చేయనున్నారు.

# కొత్త లేబర్ కోడ్స్‌తో సింగరేణిలో కలకలం

### కార్మిక హక్కులపై కేంద్రం కొత్త చట్టాలు

### యూనియన్ల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనలు



**భూపాలపల్లి,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో పెద్ద మార్పులకు దారితీసే నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య కోడ్‌ల రూపంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలు అమలులోకి వస్తే, సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ముఖ్యంగా కార్మిక సంఘాల పాత్ర, సమ్మెల హక్కు, పని గంటలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ఇప్పటికే కార్మిక వర్గాల్లో చర్చ మొదలైంది.సింగరేణి సంస్థలో ప్రస్తుతం వేలాది మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. బొగ్గు గనుల్లో కష్టతర పరిస్థితుల్లో పని చేసే కార్మికులకు ఇప్పటివరకు అమలులో ఉన్న నిబంధనలకంటే కొత్త లేబర్ కోడ్స్ భిన్నమైన విధానాన్ని తీసుకురానున్నాయి. ముఖ్యంగా“ఒకే రకమైన వేతన నిర్వచనం” అనే అంశం ఉద్యోగుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. కొత్త కోడ్ ప్రకారం ప్రాథమిక వేతనం మొత్తం జీతంలో కనీసం యాభై శాతం ఉండాల్సి ఉంటుంది. దీంతో ఉద్యోగుల పీఎఫ్, గ్రాట్యుటీ మొత్తాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా ఇది ఉద్యోగుల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా మారుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.అయితే ఇదే అంశం మరోవైపు ఉద్యోగుల నెలవారీ చేతికి వచ్చే జీతంపై ప్రభావం చూపే అవకాశముంది. ప్రాథమిక వేతనం పెరగడం వల్ల పీఎఫ్ కట్టుబాట్లు కూడా పెరుగుతాయి. ఫలితంగా ప్రతి నెలా చేతికి వచ్చే నగదు తగ్గే పరిస్థితి ఏర్పడవచ్చని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులు ఈ మార్పును భారంగా భావించే అవకాశం ఉందని కార్మిక సంఘాల నాయకులు చెబుతున్నారు.సామాజిక భద్రత కోడ్ ద్వారా కాంట్రాక్టు కార్మికులకు కూడా బీమా, పింఛన్, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించే మార్గం సుగమం కానుంది. ఇప్పటివరకు అనేక రంగాల్లో కాంట్రాక్టు కార్మికులు ప్రాథమిక భద్రత లేకుండా పనిచేస్తుండగా, కొత్త చట్టాలతో వారికి కొంత రక్షణ లభిస్తుందని భావిస్తున్నారు. సింగరేణిలో భారీ సంఖ్యలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇది కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది. ఇక సెలవుల విషయంలో కూడా మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు సంవత్సరానికి 240 రోజులు పని చేసిన వారికి మాత్రమే వార్షిక సెలవుల అర్హత ఉండేది. కొత్త నిబంధనల ప్రకారం ఆ పరిమితిని 180 రోజులకు తగ్గించారు. దీనివల్ల ఎక్కువ మంది కార్మికులు సెలవుల ప్రయోజనం పొందే అవకాశం ఉంది.అయితే పని గంటల అంశం మాత్రం తీవ్ర చర్చకు దారితీస్తోంది. కొత్త కోడ్స్ ప్రకారం రోజువారీ పని గంటలను 12 గంటల వరకు పెంచే అవకాశం ఉండటం గనికార్మికులను కలవరపెడుతోంది. వారానికి మొత్తం 48 గంటల పరిమితి కొనసాగినా, రోజుకు ఎక్కువసేపు పని చేయాల్సి రావడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడి పెరుగుతుందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికులకు ఇది ప్రమాదకర పరిస్థితులకు దారితీసే అవకాశముందని అంటున్నారు.పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా యాజమాన్యాలకు మరింత అధికారం లభిస్తుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. 300 మందికి లోపు కార్మికులు పనిచేసే యూనిట్లలో ప్రభుత్వ అనుమతి లేకుండానే లేఆఫ్‌లు, తొలగింపులు చేపట్టే అవకాశం ఉండటంతో ఉద్యోగ భద్రతపై అనిశ్చితి నెలకొంది. సింగరేణి వంటి పెద్ద సంస్థల్లో ప్రత్యక్ష ప్రభావం తక్కువగా ఉన్నా, అనుబంధ విభాగాలు మరియు కాంట్రాక్టు రంగంపై దీని ప్రభావం ఉండొచ్చని కార్మిక నిపుణులు చెబుతున్నారు. కార్మిక సంఘాల విషయానికి వస్తే, కొత్త కోడ్స్ యూనియన్ల వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకురానున్నాయి. 51 శాతం కంటే ఎక్కువ సభ్యత్వం ఉన్న యూనియన్‌కే అధికారిక గుర్తింపు ఇవ్వాలనే ప్రతిపాదనతో పెద్ద యూనియన్లకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. దీంతో చర్చలలో స్పష్టత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, చిన్న యూనియన్లు మాత్రం తమ ఉనికిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.సమ్మెల హక్కుపై విధించిన కొత్త నిబంధనలు కార్మిక సంఘాలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. సమ్మెకు వెళ్లాలంటే కనీసం 60 రోజుల ముందే నోటీసు ఇవ్వాల్సి ఉండటం, వివాదం ట్రిబ్యునల్‌లో ఉన్న సమయంలో సమ్మె నిషేధం ఉండటం వంటి అంశాలు యూనియన్ల ఉద్యమ శక్తిని తగ్గిస్తాయని నాయకులు ఆరోపిస్తున్నారు. సింగరేణిలో తరచూ జరిగే తక్షణ నిరసనలు, ఆకస్మిక ఆందోళనలు ఇకపై కష్టతరమయ్యే అవకాశం కనిపిస్తోంది.ఇంకా యూనియన్లలో బయటి వ్యక్తుల పాత్రపై ఆంక్షలు పెరగడం కూడా రాజకీయ ప్రభావాన్ని తగ్గించే అంశంగా మారనుంది. ఇప్పటివరకు రాజకీయ పార్టీల అనుబంధ యూనియన్లు కీలక పాత్ర పోషించగా, కొత్త నిబంధనలతో ఆ పరిస్థితిలో మార్పులు రావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.మరో కీలక అంశం సింగరేణిలో అమలులో ఉన్న జాతీయ బొగ్గు వేతన ఒప్పందం (ఎన్సీడబ్ల్యూఏ). ఈ ఒప్పందంలోని నిబంధనలు, కొత్త లేబర్ కోడ్స్ మధ్య భేదాలు తలెత్తే అవకాశం ఉందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పని గంటలు, భద్రతా ప్రమాణాలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో ఘర్షణలు తలెత్తవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా చూస్తే, కొత్త లేబర్ కోడ్స్ కార్మికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే అవకాశమున్నా, తక్షణ ప్రయోజనాలు, ఉద్యోగ భద్రత, సమ్మెల హక్కుల విషయంలో మాత్రం కొత్త సవాళ్లను తీసుకురానున్నాయని స్పష్టమవుతోంది. సింగరేణి వంటి సంస్థల్లో ఈ మార్పులు ఎలా అమలవుతాయన్నదే ఇప్పుడు కార్మిక వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.





# గోదావరిలో మునిగి ఇద్దరు యువకులు మృతి

### గ్రామంలో విషాదఛాయలు.. ప్రాణాలు తీసిన ఈత సరదా

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 10,:** గోదావరి నదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది . మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ నరేష్, సంపత్, రొయ్యూరు గ్రామానికి చెందిన జిట్టా విశ్వవర్ధన్ వయస్సు 19 సంవత్సరాలు ముగ్గురు యువకులు సరదాగా ఈత కొట్టేందుకు గోదావరి నదిలో ఆదివారం దిగగా విశ్వవర్ధన్ నది ప్రవాహంలో చిక్కు కోగా కాపాడేందుకు నరేష్ ప్రయత్నించగా ఇద్దరూ నీట మునిగి చనిపోయారని సంపత్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నట్లు తెలిపారు. మృతుల సమాచా రం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్లు జాలర్లచే గాలింపు చర్యలు చేపట్టగా నరేష్ విశ్వవర్ధన్ మృతదేహాలను వెలికి తీశారని తెలిపారు. మృతి చెందిన నరేష్ కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నట్లు వారు తెలిపారు. విశ్వవర్ధన్ మృతి చెందడంతో చేతికి అంది వచ్చిన కొడుకు మృతి చెందడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. యువకుల మృతి తో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రామయ్య చెంతకు అంజన్న మాలధారణ భక్తులు

### – రేపు రామాలయంలో మాల విరమణకు దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

### – కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య పట్టు వస్త్రాలు అందజేసిన దేవస్థానం ఈవో

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలంలో మంగళవారం జరిగే హనుమాన్ జయంతి వేడుకలకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అంజన్న దీక్షితులు భద్రాచలం చేరుకొని రామయ్య దర్శనం చేసుకుంటున్నారు. గత మూడు రోజులుగా హనుమాన్ భక్తుల రద్దీ పెరిగింది. అలాగే రామాలయంలో సైతం మంగళవారం జరిగే హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా దేవస్థానం తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రామాలసమయాల్లో మార్పుతో పాటు అంజన్న ఆలయం వద్ద భక్తులకు త్వరితగతిన దర్శనం, మాల విరమణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రముఖ అంజన్న క్షేత్రమైన కొండగట్టులో ఆదివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం తరపున హనుమజ్జంతి సందర్భంగా పట్టువస్త్రాలు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆధ్వర్యంలో బృందం సమర్పించారు. ఈ సందర్భంగా కొండగట్టు దేవస్థానం తరపున ఆలయ అధికారులు స్వాగతం పలుకగా ఒగ్గు డోలు నృత్యాలు, కోలాటాలతో కళాకారుల విన్యాసాలు చేస్తుండగా హనుమాన్ భక్తుల సమక్షంలో భద్రాద్రి రామయ్య కానుకగా పట్టువస్త్రాలను కొండగట్టు వైదిక బృందంకు అందజేశారు. ప్రతి ఏటా ఇదే విధంగా పెద్ద జయంతి ఉత్సవాల సమయంలో భద్రాద్రి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తుంటారు.భద్రాచలంలో శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాలతో పాటు హనుమాన్ జయంతికే అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. రామయ్య స్వామికి హనుమాన్ వీర భక్తుడు కావడంతో ఇటీవల కాలంలో ఆంజనేయ మాలధారు లు అధిక సంఖ్యలో భద్రగిరి వస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు భద్రాద్రి రామయ్య చెం తన ఇరుముడి విరమిస్తున్నారు. సుమారు వారం రోజులపాటు 50 వేల మందికి పైగానే స్వామివారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో గత ఐదేళ్ల నుంచి హనుమాన్ జయంతి క్రమంగా ఉత్సవంగా మారుతోంది. మంగళవారం హనుమాన్ జయంతి నిరహించనుండటంతో భక్తులకు దేవస్థానంలోని ఆంజనేయస్వామి ఉపాలయంలో మాల విరమణ చేస్తారు.



# ఇళ్ల గణనకు అంతా సిద్ధం

### పూర్తయిన స్వీయ గణన

### సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం నేటి నుండి జూన్ 9 వరకు కొనసాగనున్న ఇళ్ళ గణన

### సిబ్బందికి మూడు విడతల్లో పూర్తయిన శిక్షణ

### పోర్టల్‌లో వివరాల నమోదు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** జన గణనకు సంబంధించి స్వీయ గణన పూర్తయింది. ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయ గణన మే 10వ తేదీతో ముగిసింది. 15 రోజులపాటు కొనసాగిన స్వీయ గణనలో కొందరు ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకున్నారు. 33 ప్రశ్నలకు సంబంధించి వివరాలను నమోదు చేశారు. ఇక స్వీయ గణన ముగియడంతో ఇళ్ళ గణన నేటి నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానుంది. జిల్లాల్లో గృహాల గణన చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం చేపట్టి మూడు విడతల్లో శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాలు అన్ని మండలాల్లో ముగిశాయి. నేడు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి వివరాలను నమోదు చేయనున్నారు. స్వీయ గణన గురించి విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచారు. ఉద్యోగస్తులు, చదువుకున్న వారు స్వీయ గణనలో తమ వివరాలను నమోదు చేశారు. ఇళ్ల గణనకు వచ్చే ఎన్యుమరేటర్లు స్వీయ గణనకు సంబంధించి వివరాలను కూడా పరిశీలించనున్నారు. స్వీయ గణనలో వివరాలను నమోదు చేసుకోని వారు నేటి నుంచి జరిగే గృహాల గణనలో ఎన్యుమరేటర్లకు వివరాలను తెలియజేయనున్నారు. ఆయా జిల్లాలలో ఎన్యుమరేటర్ల, సూపర్వైజర్ల నియామకం పూర్తిచేసి శిక్షణ ఇచ్చి గణనకు సిద్ధం చేశారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లకు వెళ్లి ఇళ్ల లెక్కింపు చేయనున్నారు. నెల రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అనంతరం 2027 ఫిబ్రవరిలో జనాభా లెక్కలను ప్రకటించనున్నారు.

జిల్లాలో కూడా బ్లాకులకు తగిన విధంగా సిబ్బందిని నియమించి లెక్కింపుకు సిద్ధం చేశారు. నేడు ప్రారంభమయ్యే గృహాల గణన జూన్ 9న ముగుస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఎలా లెక్కించాలి పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. పూర్తిగా డిజిటల్ విధానంలో జనాభా వివరాలను సేకరిస్తారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా జన గణన చేసేలా సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. డిజిటల్ విధానంలో వివరాలను పోర్టల్ లో నమోదు చేసుకుంటారు. ఇది ఇలా ఉండగా స్వీయ గణన ఆన్లైన్ లో చేస్తే సమయం తక్కువ తీసుకుంటుంది. సిబ్బంది గృహాలకు వచ్చి 33 ప్రశ్నలకు సంబంధించి వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలంటే గంటకు పైగా సమయం తీసుకునే అవకాశం ఉంటుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం స్వీయ గణన చేసుకునే అవకాశం కల్పించింది. స్వీయ గణన చేసుకోవాలని ఎంత ప్రచారం చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో జరగలేదనేది సమాచారం. ఇంకా ఎంతోమంది వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంది. 2011లో జనాభా లెక్కలు జరిగాయి. 2021 లో జరగాల్సి ఉండగా కరోనా కారణంగా జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణకు శ్రీకారం చుట్టి 2027 ఫిబ్రవరిలో జనాభా లెక్కలను ప్రకటించనున్నారు.



## విద్యా వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి



**నర్సంపేట, మే 10, ప్రభాతవార్త**

మే 11 నుండి మే 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. ఆదివారం కళాశాల సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు. నిన్న జరిగిన ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో తెలియజేసిన మార్గదర్శకాలు, కార్యక్రమాల అమలు విధానం, విద్యార్థుల భాగస్వామ్యం, కళాశాలలో చేపట్టవలసిన విద్యా, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యా వారోత్సవాలను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సృజనాత్మకంగా, సమర్థ వంతంగా నిర్వహించాలని సూచించారు. విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం మే 17న నిర్వహించబడుతుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి క్రీడాకారులను సన్మానించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయ వంతం చేయడానికి కళాశాల అధ్యాపకులు, విభాగాధిపతులు, విద్యార్థులు సమన్వయంతో పనిచేయాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బయోకవర్లను అందించిన మున్సిపల్ కమీషనర్



**నర్సంపేట, మే 10, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ, క్యాన్సర్ వ్యాది నిరోదిక బయోడిగ్రేడబుల్ కవర్‌లను నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ఒక "టీ" సెంటర్ లో ఆదివారం అందించారు. ప్లాస్టిక్ కవర్లలో వేడివేడి "టీ"లను పార్సిల్ ద్వారా తీసుకుపోద్దన్నారు. అందులోని "టీ "త్రాగితే క్యాన్సర్ వ్యాధి సోకే ప్రమాదం ఉన్నదని ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి "టీ" సెంటర్ లో గాజు గ్లాస్,పింగాణి కప్,లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపు

**చెన్నారావుపేట, మే 10, ప్రభాతవార్త**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో సమ్మర్ క్యాంప్ నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అమీనాబాద్‌లోని టీజీఎంఎస్(పీఎంశ్రీ) పాఠశాల ఆధ్వర్యంలో లెట్స్ షైన్ పేరుతో వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చెన్నారావుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎవరైనా ఈ క్యాంపులో చేరవచ్చని, ఈ శిబిరంలో కేవలం వంద మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించబడుతుందని, ఆసక్తి గల విద్యార్థులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు కేవలం నైపుణ్యాలను నేర్చుకోవడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని వ్యక్తిత్వ వికాసాన్ని పొందుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ అమీనాబాద్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## గోదావరిలో మునిగి ఇద్దరు యువకులు మృతి గ్రామంలో విషాదఛాయలుప్రాణాలు తీసిన ఈత సరదా





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 10,:**

గోదావరి నదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది . మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ నరేష్, సంపత్, రొయ్యూరు గ్రామానికి చెందిన జిట్టా విశ్వవర్ధన్ వయస్సు 19 సంవత్సరాలు ముగ్గురు యువకులు సరదాగా ఈత కొట్టేందుకు గోదావరి నదిలో ఆదివారం దిగగా విశ్వవర్ధన్ నది ప్రవాహంలో చిక్కు కోగా కాపాడేందుకు నరేష్ ప్రయత్నించగా ఇద్దరూ నీట





మునిగి చనిపోయారని సంపత్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నట్లు తెలిపారు. మృతుల సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల జాలర్లచే గాలింపు చర్యలు చేపట్టగా నరేష్ విశ్వవర్ధన్ మృతదేహాలను వెలికి తీశారని తెలిపారు . మృతి చెందిన నరేష్ కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నట్లు వారు తెలిపారు. విశ్వవర్ధన్ మృతి చెందడంతో చేతికి అంది వచ్చిన కొడుకు మృతి చెందడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. యువకుల మృతి తో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి..

## కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక విధానాలు తిప్పికొట్టాలి



**జనగామ, మే 10 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీ తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి కార్మిక పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటాల సోమన్న అన్నారు. ఆదివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ రూల్స్ ప్రతులను సిఐటియు ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ సెంటర్ వద్ద దగ్ధంచేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాతాల సోమన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, కోశాధికారి అన్నబోయిన రాజు, సహాయ కార్యదర్శి బూడిద ప్రశాంత్, బండారు శంకర్, కొమురయ్య , స్వామి, సునీత, నరసింహులు, రాజు, పాల్గొన్నారు.

## మోదీ సభకు తరలిన బీజేపీ నాయకులు

**బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :**

హైదరాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు బచ్చన్నపేట మండలంలోని పలుగ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారీగా తరలివెళ్లారు. మోదీ సభ విజయవంతం కావాలని మండలవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి సర్పంచ్ బెజాడి సిద్ధులు, గీససందీప్, చిమ్ముల నరేందర్‌రెడ్డి, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, దొంతుల చంద్రమౌళి, పెండెం నాగేష్, బల్ల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## చేతికి వచ్చిన పంట అగ్గిపాలు



**చెన్నారావుపేట, మే 10, ప్రభాతవార్త**

చేతికి వచ్చిన పంట విద్యుద్ఘాతంతో అగ్నిపాలైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబ్ అనే కౌలు రైతు పండించిన మూడు ఎకరాల మొక్కజొన్న పంట షాట్ సర్క్యూట్ వల్ల మంటలు అంటుకోవడంతో రూ.రెండులక్షల యాభై వేల పంట నష్టం వాటిల్లిందన్నారు. అప్పులు తెచ్చి పంట సాగు చేస్తే తీరని నష్టం వాటిల్లిందన్నారు. సదరు రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మామిడి రైతుకు మళ్లీ కన్నీళ్లే... -వందల టన్నుల్లో నేలరాలిన మామిడి -లబోదిబోమంటున్న రైతులు



**నల్లబెల్లి, మే 10, ప్రభాతవార్త**

గత కొన్ని సంవత్సరాలుగా కాయనంత మామిడికాయ ఈ సంవత్సరం మూడింతల రెట్టింపుతో మామిడి రైతుల తోపాటు కవులు రైతులను సంతోషం పెట్టే విధంగా చెట్టు నిండా కాపు కనిపించడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆనందం మామిడి రైతులకు అడవికి కాసిన వెన్నెలగా మారింది. శనివారం రాత్రి వీచిన గాలి దుమారం తో పాటు భారీ వర్షానికి వేల టన్నుల్లో మామిడి రాలిపోవడం అన్నదాతలను అయోమయానికి గురిచేసింది. పంట చేతికి వచ్చి మాకు ఉన్న కష్టాలు కాస్తంత తీరిపోతాయని ఆశపడిన అన్నదాతకు నిరాశే మిగిలిందని మామిడి రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం తో పాటు మండలంలోని కన్నారావుపేట. మేడపల్లి రాంపూర్. రుద్రగూడెం. పంతులపల్లి. ముచ్చింపుల. అరవయ్యాపల్లి. రంగాపూర్ గ్రామాల సమీపంలో ఉన్న వందల ఎకరాల మామిడి తోట ల్లో శనివారం రాత్రి వీచిన వారి గాలి దుమారం తో పాటు భారీ వర్షానికి మామిడిపండు అంతా నేలరాలింది దీంతో మామిడి రైతు తో పాటు మామిడి తోటలను పట్టిన కవులు రైతులు సైతం తలబాదుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకో సుమారు 20 రోజుల్లో మార్కెట్కు తరలించే మామిడి పంట వర్షార్పణం కావడంతో ఏమి చేయని దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు వాపోయారు. మార్కెట్లో రాలిన మామిడికి మద్దతు ధర లభించాలని చేసిన అప్పులు ఏ విధంగా తీర్చాలని కౌలు రైతులు దిగాలుగా కన్నీటి పర్యంతమయ్యారు. దీనిపై సంబంధిత ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంట నష్టం పై తక్షణమే అంచనా వేసి మామిడి రైతు తో పాటు కవులు రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించి అన్ని విధాల ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది

### కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ సికింద్రాబాద్ ప్రజా ఆగ్రహ సభకు భారీగా తరలిన కాటారం బీజేపీ శ్రేణులు....



**కాటారం, మే 10, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందని బీజేపీ కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆగ్రహ సభకు కాటారం మండలం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి పార్టీలు ఓటింగ్‌లో వ్యతిరేకించి, బిల్లు అమలు కాకుండా అడ్డుకున్నాయని విమర్శించారు. విపక్షాల తీరుకు నిరసనగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు మహిళలు, యువత మరియు పార్టీ శ్రేణులతో ఈ ప్రజా ఆగ్రహ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధిని చాటుతూ.. ఈ రోజే ప్రధాని మోడీ సుమారు రూ. 8 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని రంజిత్ కుమార్ గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు కనపడకపోవడం విచారకరమని ఎద్దేవా చేశారు. పశ్చిమ బెంగాల్ విజయంతో దేశవ్యాప్తంగా పార్టీకి నూతన ఉత్తేజం వచ్చిందని, రానున్న రోజుల్లో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొంతల రవీందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు గంట అంకయ్య, ఇంజమూరి సదానందం, పోలింగ్ బూత్ అధ్యక్షులు కట్టేకోళ్ల పర్వతాలు, ఆత్మకూరి రమేష్, గంట మహేష్, వేముల లింగయ్య, కార్యకర్తలు తరలివెళ్లారు.

## చిలుముల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

### అండగా ఉంటామని భరోసా..
### శ్రీనివాస్ మృతి తీరని లోటని సంతాపం..

**మహదేవ్‌పూర్, మే 10, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన చిలుముల శ్రీనివాస్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు శ్రీనివాస్ నివాసానికి వెళ్లారు. మరణించిన శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ.. శ్రీనివాస్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటని, మరణ వార్త తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతూ, వ్యక్తిగతంగా తాను ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.





# ధాన్యం విక్రయంలో రైతన్నల అరిగోస

### కొనుగోలు కేంద్రాలు, హమాలి, రైస్ మిల్లర్ల నిర్వాకంతో నరకయాతన..



.. రాజాపేట, మే 10 ప్రభాతవా

రాజాపేట మండలంలో రైతన్నల కష్టాలు చెప్పనలవిగా ఉన్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలుకు అరిగోస పడుతున్నారు. గత నెల 13వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా నెల రోజులు కావస్తున్నప్పటికీ 20 ధాన్యం కొనుగోలు మాత్రమే అయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు రెండు నెలలు దాటే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత సీజన్ లో సుమారు రెండున్నర లక్షల బస్తాలు ధాన్యం సేకరణ జరగగా ఈసారి దాదాపు రెట్టింపు బస్తాల ధాన్యం రానున్నట్లు ముందుగానే వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అందుకు అనుగుణంగా మండలంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఎక్కువగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇందులో ఆరు కేంద్రాలను సమభావన సంఘాలకు, 14 కేంద్రాలు ఐజేపీ ద్వారా కొనసాగిస్తున్నారు. కాగా కొనుగోలు కేంద్రాలలో మొత్తం 50 వేల వరకు బస్తాల ధాన్యం ఉండగా, మరో రెండు లక్షల బస్తాల ధాన్యం రాశులు నిల్వ ఉన్నాయి. మరి కొంత ధాన్యం రైతుల నుండి కేంద్రాలకు రానున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాశులు పోసిన ధాన్యం కాంటా అయ్యే వరకు రోజులు గడుస్తుండడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వల్ల రక్షణ కోసం తార్పండ్ల అద్దె, దొంగల నుండి రక్షించుకునేందుకు కావలా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఆర్థిక నష్టాలు తప్పడం లేదు. రైస్ మిల్లర్ల సతాయింపు అక్కడున్న హమాలీల ఆలస్యంతో కూడా మరింత ఇబ్బందులు రైతులకు కలుగుతున్నాయి. విపక్షాలు రైతుల కోసం ధాన్యం కొనుగోలు చేయాలంటూ పెడుతున్న ఏ కరువు ఆందోళన నిరసన అక్కరకు రాకుండా పోతున్నాయి. తరుగు నాణ్యత పేరుతో గిట్టుబాటు ధర కంటే తక్కువ చెల్లించనున్నట్లు, 40 కిలోల కంటే ఎక్కువ కాంటావేసి క్వింటాలుకు నాలుగు కిలోల తరుగు తీయడం రైతులకు మరో రకమైన దోపిడీ జరుగుతుంది. ఇలా నెలపాటు ధాన్యం విక్రయింపు ఇబ్బందులు పడుతున్న రైతులు తరుగు నాణ్యత పేరుతో ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నారు. పరిస్థితిని బట్టి కొందరు దళారులకు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే అదనుగా అలుసుగా తీసుకుంటున్న దళారులు క్వింటాల్ కు 1600 నుండి 1700 రూపాయలకు కొనుగోలు చేసి రైతన్నలను నిలువునా ముంచుతున్నారు. సేద్యం చేసిన సమయం కష్టం కంటే పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు రైతుల కళ్ళ నుంచి రక్త కన్నీరు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు బద్ధకం వీడి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు ఆర్థికంగా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని పలు పార్టీల వారు డిమాండ్ చేస్తున్నారు.




## బీసీ జనగణన కోసం వీహెచ్ దీక్షకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మద్దతు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా బీసీలకు ప్రత్యేక కులగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ, ప్రభుత్వసలహాదారువి.హనుమంతరావు అంబర్ పేటలోని తన నివాసంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మద్దతు ప్రకటించారు. ఆదివారం వీహెచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీక్షలో పాల్గొన్న ఆయన బీసీ వర్గాల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలంటే బీసీ జనగణన అత్యవసరమని స్పష్టం చేశారు. బీసీల అసలు జనాభా గణాంకాలు వెలుగులోకి వచ్చినప్పుడే వారికి రావాల్సిన హక్కులు, అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీసీ వర్గాలు దశాబ్దాలుగా సముచిత ప్రాతినిధ్యం కోసం పోరాడుతున్నాయని, కులవారీ గణన ద్వారానే వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితి దేశానికి తెలుస్తుందని తెలిపారు. బీసీ జనాభాకు అనుగుణంగా విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వి.హనుమంతరావు చేపట్టిన దీక్ష సామాజిక న్యాయం కోసం జరుగుతున్న మహత్తర ఉద్యమమని, దీనికి బీసీ సమాజం విస్తృత మద్దతు తెలుపుతోందని ఎమ్మెల్యే అన్నారు. హనుమంతరావు చేస్తున్న పోరాటానికి తాము అండగా నిలుస్తామని, బీసీల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశవ్యాప్తంగా బీసీ జనగణన చేపట్టి వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధ హక్కులు, సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**ఆలేరు, మే 10 (ప్రభాతవార్త):**

ఆలేరు మండలం శారాజీపేటలోని గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్‌పీహెచ్‌ఎస్) ఆవరణలో 20052006 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. "మళ్ళీ బడికి పోదాం 2026" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల కలయికతో సందడిగా మారింది.ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, ఉమాదేవి, ప్రభాకర్ రెడ్డి, కిష్టయ్య, నాగేందర్, జంగయ్య, సంధ్యారాణి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, 20 ఏళ్ల తర్వాత కూడా విద్యార్థులు ఒకే చోట చేరి పాఠశాల పట్ల గౌరవాన్ని చాటుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు మళ్లీ కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 20052006 బ్యాచ్‌కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలి





## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబందిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జనగామ మండలంలోని వడ్లకొండ క్రాస్‌రోడ్, నర్మెట్ట మండలంలోని హనుమంతపూర్ అనంతరం తరిగొప్పుల, చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, వెంకటాద్రిపేట, మల్కాపూర్, చిల్పూర్ గుట్టలలో పర్యటించి అక్కడ ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యంవివరాలను కలెక్టర్ తెలుసుకొని నిల్వలు లేకుండా వెంటనే మిల్లులకు తలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వేగవంతంగా రవాణా చేయుటకు దిశనిర్ధేశం చేశారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లారీలపైనే ఆధారపడకుండా అవసరమైతే ఇతరాత్ర వాహనాలను ద్వారా మిల్లులకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోజువారిగా కేంద్రాలోగల నిల్వలు, మిల్లులకు తరలించిన వివరాల నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించుటలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని నిర్వహకులకు కలెక్టర్ స్పష్టంచేశారు. గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో ఉండే ప్రతీధాన్యం గింజను మిల్లులకు తరలించే వరకు శ్రమించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కొనుగోలుచేసిన ధాన్యం వివరాలను నమోదు చేస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. ఏమైన సమస్యలు ఉంటే తమదృష్టికి తేవాలన్నారు. అలాగే ధాన్యాన్ని కొనుగోలు చేసిన వివరాలు మిల్లులకు రవాణాచేస్తున్న ధాన్యం వివరాలను సంబంధిత రిజిష్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు.

## ఈజీఎస్ పనులు సద్వినియోగం చేసుకోవాలి



బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం (ఈజీఎస్) పనులను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఆరె రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో ఎక్కువమంది కూలీలు పాల్గొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని వారు కోరారు. పనికోరిన ప్రతీకుటుంబానికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు జాబ్ కార్డుల ప్రాధాన్యత, పనిదినాల వివరాలు, కూలీలకు అందే సౌకర్యాలపై వివరించి అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ ఆరె రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నూతన మండల కమిటీ ఎన్నిక

తరిగొప్పుల, మే 10 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ రాష్ట్రఅధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకాంగ్రెస్ నూతన కమిటీని ప్రకటించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా బట్టు మహేందర్ రెడ్డి, శెట్టే సదయ్య, సిరిగిరి దాసు, ప్రధాన కార్యదర్శులుగా మచ్చ నిత్యానందం, యారవ చిన్న భాస్కర్ రెడ్డి, యాటెల్లి ప్రభాకర్, దామెర జయరాజు, కార్యదర్శులుగా గాదెపాక శ్రీనివాస్, జింక రాజు, భానోత్ భీమ్ చంద్, తరాల పెల్లి సమ్మయ్య, ఎండి సలీం, లకావత్ బాలు, జోసప్, జలత మహేందర్, చెన్నూరి రామచంద్రం, సుంకరి రాజు, కందారపు కనకచారి, కోశాధికారి నాగపూరి సది, అధికార ప్రతినిధి వడ్లూరి నరహరి, కార్యవర్గ సభ్యులు లావుద్య రమేష్, బండి రజిత, నోముల రాణి, పాకాల అంజయ్య, సాంబారి నర్సింహులు, గొలుసుల రాజు, దండ్యాల మన్మోహన్ రెడ్డి, భూక్య గోవింద్, గాలి ఐలయ్య, లకావత్ రవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీ భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి, సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతంకోసం పనిచేస్తామన్నారు.

## తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా ఇలాంటి దాడులు లేవు

చొప్పదండి,ప్రభాతవార్త:



అంత పెద్ద తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పైశాచిక దాడులను చూడలేదని, కానీ బిజెపి నేతలు గుండాలల వ్యవహరించి ఏకంగా ఒక మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటిపై దాడి చేయడం పైసాచికమైనని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రవీందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అనే ధ్యాస లేకుండా ఒక కేంద్రమంత్రి హోదాలో ఉండి వారి అనుచరుల చేత ఇలాంటి దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే పరిణామమని, ప్రజలకు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కేంద్ర మంత్రి అనుచరులే ఇలా విధ్వంసాలకు పాల్పడుతుంటే, ఇక ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్య నేతలు కే టి ఆర్, హరీష్ రావు లపై బిజెపి, కాంగ్రెస్ నేతలు వారి నోటికి వచ్చిన విధంగా బూతులు తిట్టుతూ, నానా హంగామా చేస్తూ వారికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రసంగాలు ఇస్తూ ముఖ్య నేతలపై బండ బూతులు తిడుతుంటే బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు చూస్తూ ఊరుకుండే ప్రసక్తే లేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే అదే స్థాయిలో తాము సమాధానం చెప్పాల్సి ఉంటుందని రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో దాడులు చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని, చట్టాన్ని కాపాడాలని రవీందర్ రెడ్డి కోరారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



మునిసిపాలిటీ చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న నిరుపేద కడ మంచి రమేష్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు రామకృష్ణ సేవా సమితిని సంప్రదించగా ఆదివారం రామకృష్ణ సేవా సమితి చొప్పదండి ద్వారా నిర్వహిస్తున్నటువంటి నిరుపేదల అంత్యక్రియల ఆర్థిక సహాయం లో భాగంగా రామకృష్ణ సేవా సమితి దాత తాటిపల్లి అజిత్ చంద్ర స్పందించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకన్న, సభ్యులు పడకంటి కృష్ణ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నటరాజ నృత్యాంజలిలో మెరిసిన బచ్చన్నపేట విద్యార్థులు



బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :

శ్రీచంద్ర కళానిలయం, శిల్పారామం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన "నటరాజ నృత్యాంజలి" కార్యక్రమంలో వందమంది కళాకారులతో పేరిణి ఆంధ్రనాట్యం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన 50మంది విద్యార్థులు పాల్గొని తమ నృత్య ప్రతిభను చాటుకున్నారు. వారి ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులందరికీ నిర్వాహకులు మెమెంటోలు అందజేసి సన్మానించారు. ఈ నృత్య కార్యక్రమానికి నట్టు వంగంగా సంతోష్ పెరుమాండ్ల, గాత్రంగా సంధ్య రాణి, మృదంగంగా వీర స్వామి, వయోలిన్‌పై ధనుంజయ్ సహకారం అందించారు. కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## కాగ్ని చాంప్ స్కాలర్షిప్ లో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు

చొప్పదండి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని రేవెల్లి గ్రామానికి చెందిన మావురం యువన అగ్ని చాంప్ స్కాలర్షిప్ 2026 లో తెలంగాణ రాష్ట్ర స్థా యి లో ప్రథమ ర్యాంకును సాధించింది. మే 9న హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన కాగ్ని చాంప్ స్కాలర్షిప్ కై రాష్ట్రవ్యాప్తంగా 1,12,733 మంది విద్యార్థులు పాల్గొని పోటీ పడగా అందులో యువన మొదటి స్థానం దక్కించుకుంది. ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయల చొప్పున 12వ తరగతి వరకు 100 శాతం ట్యూషన్ ఫీజు రియంబర్స్మెంట్ గా యువ నాకు అందం ఉన్నాయి. ఈ పురస్కారాన్ని హైదరాబాదులోని టీ హబ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ, కాగ్నిటివ్ స్కోర్ సీఈవో చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని యువనా అందుకుంది. ఒకే పరీక్ష ద్వారా 8వ తరగతి నుండి ఇంటర్ వరకు నిరంతర ఆర్థిక సహాయం అందించే ఈ స్కాలర్షిప్ సాధించి, యువనా అనేకమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## నర్మెట నుంచి మోడీ సభకు తరలిన బీజేపీ నాయకులు



నర్మెట, మే 10 ప్రభాతవార్త :

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఆదివారం జరుగుతున్నటువంటి ప్రధాని మోడీ బహిరంగ సభకు నర్మెట్ట మండలకేంద్రం నుండి మండల ఉపాధ్యక్షుడు రాజబోయిన జహంగీర్ అధ్యక్షతన ఆగపేట ఉప సర్పంచ్, బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి సొక్కం అనిల్‌కుమార్ పాల్గొని జెండాఊపి వాహనాలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ సొక్కం అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశప్రధాని పాల్గొంటున్న బహిరంగ సభలో సుమారు మూడువేల కోట్లకుపైగా అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి చెవుల రాజు, జిల్లా యువమోర్చా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్, మాన్‌కి బాత్ కన్వీనర్ గంగం గాల్ రెడ్డి, బీజేవైఎం నర్మెట కార్యదర్శి రాజబోయన అనిల్, బిజెపి మండలకార్యదర్శి లోక కృష్ణమూర్తి, బుత్ అధ్యక్షులు పెండ్లిశివ, నక్క సంపత్, యాదగిరి, చెల్లం శంకరయ్య, వైద్యం సుధాకర్, రాకేష్, వినయ్, గంగం నర్సి రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా...

**అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**
**బాధిత కుటుంబానికి ఆత్మీయ భరోసానిచ్చిన**
**డాక్టర్ పీర్ల.కృష్ణబాబు.**
**ప్రజా సమస్యలకు చెక్ పెడుతున్న**
**అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండేషన్.**



**వెంకటాపురం ప్రభాత వార్త, మే౹౦:** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్సీ మర్రిగూడెం గ్రామానికి చెందిన తోటమల్ల సత్యనారాయణ భార్య నారాయణమ్మ తీవ్ర అనారోగ్య సమస్యలతో ఎన్నో ఏళ్లుగా బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో జీవనం సాగిస్తున్నారు. పలు రకాల ఆరోగ్య సమస్యలతో రోజువారీ జీవితం కూడా కష్టసాధ్యంగా మారిన ఆ కుటుంబం సహాయం కోసం ఎదురు చూస్తోంది. అనారోగ్యంతో పాటు ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న తోటమల్ల కుటుంబ దుస్థితి పై అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండేషన్ అధినేత డాక్టర్ పీర్ల కృష్ణబాబు దృష్టికి చేరడంతో వెంటనే స్పందించారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ యువసేన ద్వారా పూర్తి వివరాలను సేకరించిన డాక్టర్ పీర్ల కృష్ణబాబు ఆదివారం మధ్యాహ్నం బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. అనారోగ్యంతో పూట గడవడమే భారంగా మారిన సత్యనారాయణ దంపతులకు ఆయన రాక ఒక ఆత్మీయ అండగా నిలిచింది. మారుమూల దళితవాడలను సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న డాక్టర్ పీర్ల కృష్ణబాబు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలను సేకరించిన అమ్మ ఫౌండేషన్ యువసేన, వారికి అవసరమైన వైద్య సహాయం మరియు ఇతర మౌలిక అవసరాలను కల్పించే దిశగా చర్యలు ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ అధినేత డాక్టర్ పీర్ల కృష్ణబాబు, మాటూరి బాలరాజ్, బట్టి విజయ్, మన్యం భార్గవ్, లవన్ మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.



# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

**భువనగిరి రూరల్ మే 10 ప్రభాతవార్త**

భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డీ హాజరై ఆలయంల ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోద రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జడ్పీటీసీ సందెల సుధాకర్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మి నారాయణ గౌడ్, భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డీ, మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, బండ సోమవారం సర్పంచ్ కాటిక జంగయ్య యాదవ్, కోడూరి ధనమ్మ సత్యనారాయణ గౌడ్ నాగేల్లి రమేష్ బిఆర్ఎస్ నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, బోల్లేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు



# ఈకేవైసీ నమోదులో శభాష్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డుల ఈకేవైసీ నమోదులో జిల్లా రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో చేపట్టిన సమగ్ర కార్యాచరణ, అధికారుల సమన్వయం, ఫీల్డ్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో ఈకేవైసీ ప్రక్రియ వేగంగా పూర్తి అవుతోంది. జిల్లాలో మొత్తం 1,18,117 మంది యాక్టివ్ కార్మికులు ఉండగా ఇప్పటివరకు 1,12,632 మంది ఈకేవైసీ నమోదు పూర్తి చేసుకున్నారు. కేవలం 5,485 మంది మాత్రమే పెండింగ్‌లో ఉండటంతో జిల్లా మొత్తం పురోగతి 95.36 శాతానికి చేరుకుంది. ఈకేవైసీ నమోదులో ఆలేరు మండలం 97.17 శాతం పురోగతితో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచింది. నారాయణపూర్, బీబీనగర్, రామన్నపేట, గుండాల మండలాలు కూడా 96 శాతానికి పైగా నమోదు పూర్తి చేసి ముందంజలో నిలిచాయి. గ్రామాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ఆధార్ ధృవీకరణ, బయోమెట్రిక్ నమోదు, మొబైల్ ఆధారిత ధృవీకరణ ప్రక్రియలను వేగవంతం చేస్తున్నారు. వలిగొండ మండలంలో 10,102 మంది యాక్టివ్ కార్మికుల్లో 9,389 మంది ఈకేవైసీ పూర్తి చేయగా 692 మంది పెండింగ్‌లో ఉన్నారు. అడ్డగూడూరు మండలంలో 6,723 మందిలో 6,320 మంది నమోదు పూర్తి చేయగా 395 మంది మిగిలి ఉన్నారు. మోత్కుర్‌పల్లి మండలంలో 7,613 మందిలో 7,167 మంది ఈకేవైసీ పూర్తి చేయగా 433 మంది పెండింగ్‌లో ఉన్నారు. రాజపేట మండలంలో 8,230 మందిలో 7,774 మంది నమోదు పూర్తి కాగా 446 మంది నమోదు చేయాల్సి ఉంది. ఆత్మకూరు (ఎం) మండలంలో 6,839 మందిలో 6,464 మంది నమోదు పూర్తి చేసి 94.60 శాతం పురోగతి సాధించింది. బొమ్మలరామారం మండలంలో 5,391 మందిలో 5,094 మంది నమోదు పూర్తి చేయగా 271 మంది పెండింగ్‌లో ఉన్నారు. యాదగిరిగుట్ట మండలంలో 5,475 మందిలో 5,196 మంది ఈకేవైసీ పూర్తి చేశారు. భువనగిరి మండలంలో 8,670 మందిలో 8,279 మంది నమోదు పూర్తి చేయగా 383 మంది పెండింగ్‌లో ఉన్నారు. మోత్కూరు మండలంలో 3,590 మందిలో 3,425 మంది నమోదు పూర్తి కాగా 158 మంది మిగిలి ఉన్నారు. చౌటుప్పల్ మండలంలో 7,073 మందిలో 6,749 మంది నమోదు పూర్తి చేసి 95.62 శాతం పురోగతి నమోదు చేసింది. పోచంపల్లి మండలంలో 5,177 మందిలో 4,959 మంది నమోదు పూర్తి చేయగా 211 మంది పెండింగ్‌లో ఉన్నారు. మోటకొండూరు మండలంలో 5,115 మందిలో 4,905 మంది ఈకేవైసీ పూర్తి చేసి 203 మంది మిగిలి ఉన్నారు. గుండాల మండలంలో 9,075 మందిలో 8,704 మంది నమోదు పూర్తి చేసి 96.09 శాతం పురోగతి సాధించింది. రామన్నపేట మండలంలో 7,824 మందిలో 7,525 మంది నమోదు పూర్తి కాగా 291 మంది పెండింగ్‌లో ఉన్నారు. బీబీనగర్ మండలంలో 5,827 మందిలో 5,605 మంది ఈకేవైసీ పూర్తి చేశారు. నారాయణపూర్ మండలంలో అత్యధికంగా 11,334 మంది యాక్టివ్ కార్మికులు ఉండగా వారిలో 10,951 మంది ఈకేవైసీ పూర్తి చేసి 96.66 శాతం పురోగతి సాధించారు. ఆలేరు మండలంలో 4,059 మందిలో 3,944 మంది నమోదు పూర్తి చేసి జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది



**100 శాతం లక్ష్యంతో ముందుకు**

**.గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి**

ఈ కేవైసీ నమోదులో 100 శాతం లక్షయాన్ని పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి .నాగిరెడ్డి తెలిపారు. ఈ కేవైసీ నమోదు తో పారదర్శకంగా కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లింపులు జరుగుతున్నాయని ,మిగిలిన కార్మికుల ఈకేవైసీ నమోదును కూడా త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను వంద శాతం లక్షయానికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని అయన తెలిపారు




## నేటి నుండి వేసవి శిక్షణా శిబిరం

**రాజాపేట, మే 10 ప్రభాతవా**



రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందని ఎంఈఓ చందా రమేష్, ప్రోగ్రాం ఇంచార్జ్ పీఎం శ్రీ హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు లు తెలిపారు. ఆదివారం విలేకరులకు వివరాలు చెబుతూ మండలం లోని విద్యార్థులు అందరూ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు . ఈ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మండలం లోని ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునన్నారు ఈ 15 రోజుల శిబిరంలో విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తూ ఇండోర్ గేమ్స్, జనరల్ నాలెడ్జ్, వ్యక్తిత్వ వికాసం, బొమ్మల తయారీ, సంగీతం , డ్రాయింగ్ తదితర అంశాల పై అవగాహన కల్పిస్తారని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వారిని ప్రోత్సహిస్తూ పంపించాలని కోరారు.

## ప్రధాని మోదీ సభకు తరలిన ప్రజలు

**రాజాపేట, మే 10 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రధాని మోదీ బహిరంగ సభకు ఆదివారం బిజెపి శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో బయలుదేరారు. ప్రత్యేక వాహనాలలో ఆయా గ్రామాల నుండి అనేకమంది స్వచ్ఛందంగా కూడా తరలివచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో సభకు బయలుదేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీ పెద్దలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**..ఆలేరు, మే 10 (ప్రభాతవార్త):**

వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శిక్షణ పొందుతూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ సూచించారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఆలేరు మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కోరారు.

## మోడీ సభకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు.

**.. ఆలేరు, మే 10 (ప్రభాతవార్త):**

చలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు ఆలేరు మండలం నుంచి బీజేపీ పార్టీ కార్యకర్తలు భారీ స్థాయిలో జన సందోహంతో బయలుదేరారు. పార్టీ జెండాలు, నినాదాలతో ఉత్సాహంగా తరలిన కార్యకర్తలు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం దేశానికి దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి, బైరి మహేందర్, చిలుకు రాజు,రాంనర్సయ్య, మహిళా లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ, గౌరవం కల్పించడమే మా లక్ష్యం

## మహిళల పట్ల గౌరవం చూపాలి..

## పసర ఎస్సై తాజుద్దీన్




**గోవిందరావుపేట ప్రభాత వార్త** ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా పసర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాజుద్దీన్ మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మహిళలకు రక్షణ గౌరవం కల్పించడమే మా లక్ష్యమని ఎస్ ఐ తాజుద్దీన్ అన్నారు. మహిళ పట్ల గౌరవం చూపాలని,అమ్మ లేకుంటే అంతా శూన్యం. సమాజంలోని ప్రతి స్త్రీలో అమ్మత్వం ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవడం అంటే మీ మాతృమూర్తికి గౌరవం ఇచ్చినట్లేనని అన్నారు.సమాజ నిర్మాణంలో మాతృమూర్తులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. కుటుంబాన్ని, సమాజాన్ని తీర్చిద్దడంలో వారి కృషి మరువలేనిదని చెప్పారు. ఒక బిడ్డను తీర్చిద్దడమే కాదు, మంచి పౌరుడిని తయారు చేయడంలో తల్లి పాత్ర అమోఘమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తల్లిని గౌరవించాలని, జీవితాంతం ఆమె ఋణం తీర్చుకోలేమని గుర్తుంచు కోవాలని సూచించారు.సమాజంలో మహిళలకు రక్షణ, గౌరవం కల్పించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని తెలిపారు.మహిళలపై జరిగే ఏ చిన్న నేరాన్నైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావాలంటే ఇంటి నుంచే మొదలు కావాలని, తల్లిదండ్రులే పిల్లలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.మాతృ దినోత్సవం కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజూ తల్లిని గౌరవించాలని కోరారు.సమాజంలోని మాతృ మూర్తులందరికీ తన తరపున, పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందేశం స్థానికుల్లో స్ఫూర్తిని నింపిందని మండల ప్రజలు అభినందించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంజా సూర్య



**గోవిందరావుపేట ప్రభాత వార్త** మండలంలోని కర్లపల్లి గ్రామంలో శనివారం జరిగిన విషాద ఘటన గ్రామంలో విషాదఛాయలు నింపింది. గ్రామానికి చెందిన రసపుత్ రాజు చిన్న లేగదూడ ఆడుతూ ఆడుతూ ఇంటి ప్రక్కన ఉన్న బావిలో పడిపోయింది. లేగదూడను రక్షించేందుకు బావిలోకి దిగిన రాజు, ఆయన కుమారుడు పవన్ ఊపిరాడక మృతిచెందారు. ఆదివారం నాడు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క కుమారుడు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య మృతుల పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబానికి ప్రభుత్వం నుండి తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, మహిపాల్ రెడ్డి, నేపాల్ రావు, మర్రి నరేష్, యూత్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది ఆదివారం కావడం వలన రాష్ట్రం నలుమూలల నుండి అలాగే వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులతో సందడిగా నెలకొంది వచ్చిన భక్తులు శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఓదెల మల్లన్న ను కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.



## తెలంగాణ గడ్డపై మరోసారి మోడీ గర్జన

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మార్క సతీష్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభలో తెలంగాణకు రూ.9400 కోట్ల విలువైన నిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం రోడ్లు, రైల్వే, నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర పతకాలు గ్రామీణ ప్రాంతాలకుఅందుతున్నాయని, తెలంగాణలో అభివృద్ధిలోకి రావాలంటే డబల్ ఇంజన్ సర్కార్ కీలకమని సభలో నేతలన్నారు. ప్రధాన ప్రసంగానికి జై మోడీ నినాదాలతో సభను హోరెత్తించారు. అలాగే సభకు హాజరయ్యేందుకు మండలంలో ఉన్న పసర గ్రామం నుండి బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ,రుద్రారపు సురేష్,మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు, బైరి అశోక్,బూత్ అధ్యక్షులు అజ్మీర జీవిత, మంత్యనాయక్, నిడివోలు పాండు, శ్రీనివాస్ తదితరులు వెళ్లారు.

## స్కంద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రామన్నపేట, మే10 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం స్కంద లైవ్ లైన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 94 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 76 మందికి రక్తం, మూత్ర పరీక్షలతో పాటు ఈ.సీ.జీ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించారు. అనంతరం రోగులకు ఉచితంగా వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిటికల్ కేర్ అండ్ పెయిన్ ఫిజీషియన్, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొత్త మాను సోంబాబు, స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రాగమాలిక దేవి, జనరల్ సర్జన్ డాక్టర్ రూపేష్, హెచ్ .ఆర్ మేనేజర్ వి. సువర్ణ, మార్కెటింగ్ మేనేజర్ ఆర్. నవీన్, నర్సింగ్ స్టాఫ్, ఫార్మసీ, ల్యాబ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఏటూర్‌నాగారం వార్త

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 10:



ములుగు జిల్లా ఏటూరునాగారం చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కోచ్ పర్వతాల కుమార స్వామి, భావనలు తెలిపారు. హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ మూడో అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లోజి. సాయిరామ్ (యు16) విభాగంలో హైజంప్‌లో రజత పతకం, ఏ. హరిప్రియ (యు18) – జావెలిన్ త్రోలో రజత పతకం సాధించినట్లు వారు తెలిపారు.

## రామప్పలో ఆస్ట్రేలియా దేశస్తులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఆస్ట్రేలియా దేశానికి చెందిన క్రెగ్ జేయిన్స్, ఆప్రిరన్ పార్డీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావస్తు టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### –ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని,ప్రజల సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ,రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఊరు కోసం... ఒక్క రోజు...

**..పారిశుధ్యమే ప్రధానం స్వచ్ఛ కమలాపూర్ కు శ్రీకారం..కన్నతల్లి లాంటి ఊరి కోసం ఒక్క రోజు కేటాయించండి సర్పంచ్ పబ్బు సతీష్**

కమలాపూర్: ప్రభాత వార్త.

"పుట్టిన ఊరు పుణ్యభూమి" అనే మాటను ఆచరణలో చూపిస్తూ కమలాపూర్ గ్రామం పారిశుధ్య విప్లవానికి శ్రీకారం చుట్టింది. గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ నేతృత్వంలో "ఊరి కోసం ఒక్క రోజు" పేరుతో చేపట్టిన శ్రమదాన కార్యక్రమం గ్రామస్తుల్లో స్ఫూర్తిని నింపుతోంది. కన్నతల్లి లాంటి మన ఊరి బాగు, మనందరి ఆరోగ్యం కోసం మన సమయంలో కేవలం ఒక్క రోజు కేటాయిస్తే చాలని సర్పంచ్ పబ్బు సతీష్ హన్మకొండ జిల్లా కమలాపూర్ యువతీ యువకులకు, గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. "స్వచ్ఛ కమలాపూర్" లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. శ్రమదానంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవంలో భాగంగా సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేశారు. పారిశుధ్య సిబ్బందికి తోడుగా చేతులకు గ్లౌజులు, చేతికి చీపుర్లు పట్టుకుని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. గ్రామ నాయకులే స్వయంగా రంగంలోకి దిగడంతో యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పారిశుధ్యం అందరి బాధ్యత ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ.. కమలాపూర్ పెద్ద గ్రామం కావడం, అందుకు తగ్గట్టు పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉండటంతో పరిశుభ్రత పరిరక్షణ పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడకుండా ప్రజలను భాగస్వాములను చేస్తేనే గ్రామాన్ని స్వచ్ఛంగా



ఉంచగలమనే ఉద్దేశంతో "ఊరి కోసం ఒక్క రోజు" కార్యక్రమనికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇకపై ప్రతి నెలా రెండు రోజులు వార్డుల వారీగా సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి శ్రమదానం నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఇతర ఊర్లలో స్థిరపడిన కమలాపూర్ వాసులు కూడా నెలకు ఒక్కరోజు గ్రామానికి వచ్చి శ్రమదానంలో పాల్గొని గ్రామస్తులకు స్ఫూర్తినివ్వాలని కోరారు. స్వచ్ఛతే లక్ష్యం మురుగు కాలువల శుభ్రత, రోడ్ల వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడం, మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధిని కోరుకునే ప్రతి యువతీ యువకుడు, గ్రామస్తుడు వారంలో ఒక రోజు మన ఊరి కోసం కేటాయించాలని, మనందరి కృషితో కమలాపూర్‌ను ఆదర్శ గ్రామంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. "రండి, మాతో కలిసి చేతులు కలపండి. పారిశుధ్య పరిరక్షణ మనందరి బాధ్యత" అని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




## నేటి నుంచి సమ్మర్ క్యాంప్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

కమలాపూర్: ప్రభాత వార్త.



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసేందుకు కమలాపూర్ పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో నేటి నుంచి 15 రోజుల ప్రత్యేక వేసవి శిబిరం ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ అనిత తెలిపారు. మే 11 నుంచి 25 వరకు రోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. సెలవులను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ 15 రోజుల శిబిరంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, యోగా, ధ్యానం, స్టోరీ టెల్లింగ్, పుస్తక పఠనం, కంప్యూటర్ బేసిక్స్ వంటి విద్యా నైపుణ్యాలతో పాటు క్రీడలు, సైన్స్ ప్రయోగాలు, చిత్రలేఖనం, కుట్టు, అల్లికలు, క్రాఫ్ట్ వంటి క్రియేటివ్ కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. చదువుతో పాటు శారీరక, మానసిక, సృజనాత్మక వికాసంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరూ ఈ శిబిరంలో ఉచితంగా పాల్గొనవచ్చని ప్రిన్సిపాల్ సూచించారు. వేసవిని వినోదంతో పాటు విజ్ఞానంగా మార్చుకునే అవకాశాన్ని పిల్లలు వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంప్ జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు.

## కుడా చైర్మన్ ని కలిసిన నూతన కార్పొరేషన్ చైర్మన్లు

మే 10, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని ఆదివారం పలువురు నూతన కార్పొరేషన్ ఛైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ తెలుగు అకాడమీ ఛైర్మన్‌గా నియమితులైన ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, మరియు తెలంగాణ మేర సహకార సంస్థ లిమిటెడ్ ఛైర్మన్‌గా నియమితులైన సంగ వెంకటరాజం గారు హనుమకొండలోని వెంకట్రామ్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తూ, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పనిచేయాలని ఆయన సూచించారు. పదవులు పొందిన నేతలు వెంకట్రామ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

## జన గణన కార్యక్రమంలో ప్రజలు పూర్తిగా సహకరించాలి

**ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్**

ఏప్రిల్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:నేటి నుండి అనగా 11 మే నుండి ప్రారంభమయ్యే జనగణన కార్యక్రమంలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని ప్రముఖ



సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లతో మర్యాదగా వ్యవహరించి, వారు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో సిబ్బందిని ఇంట్లో కూర్చోబెట్టి కనీసం చల్లని మంచినీళ్లు అందించడం మన సంస్కృతి, మర్యాదకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన విధులను నిర్వర్తిస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించి జనగణన కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చూడాలని కోరారు. సిబ్బంది పట్ల ఎలాంటి సందేహాలు వచ్చినా వారి గుర్తింపు కార్డులోని వివరాలను పరిశీలించి, అందులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని తెలిపారు. జనగణన పేరుతో కొందరు మోసాలకు పాల్పడే అవకాశాలు కూడా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిమ్మల శ్రీనివాస్ సూచించారు

## మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తొట్ల.రాజు యాదవ్

కాజీపేట్ మండల్ మే10(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం లోని కాజీపేట మండల్ 45 డివిజన్ కుమ్మరిగూడెంనికి చెందిన అలుగోజు. సదానందం, తల్లి అయిన తారమ్మ మరణించగా వారి కుటుంబాన్ని కలిసి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల. రాజు యాదవ్, డాక్టర్. భోగి .రాజు, బండి. ం వి, కోతి. రాజ మోళి, నార్లగిరి. యాదగిరి, గున్నాల. వెంకన్న, మహేష్, రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులు సామాజిక సేవలో పాల్గొనాలి

ఏసిపి. పింగిలి ప్రశాంత్ రెడ్డి.

హసన్ పర్తి, మే 10, ప్రభాతవార్త.



సమాజంలో విద్యావంతులుగా ఉన్న వ్యక్తులు స్థానికంగా జరిగే సామాజిక సేవలో విరివిగా పాల్గొనాలని కాజీపేట ఏసిపి పెండ్లి ప్రశాంత్ రెడ్డి తెలిపాడు. హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198990 పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పనిని ప్రభుత్వమే చేయాలంటూ చూడడం కంటే కొంతమంది ఒక సమూహంగా ఏర్పడి సామాజిక కార్యక్రమాలు చేయడం మన బాధ్యతగా భావించాలన్నారు .ప్రతి ఒక్కరూ సేవ చేయాలని దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. మానసిక వ్యాధితో బాధపడుతున్న తమ మిత్రుడికి మెరుగైన వైద్యం అందిస్తూ అతని సాధారణ వ్యక్తిగా తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్న 1989 90 ఎస్ ఎస్ సి బ్యాచ్ వ్యక్తులను ఆయన అభినందించాడు. ఐకమత్యంగా ఉండి ముందుకు సాగితే ప్రతి ఒక్కటి సాధ్యమే అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 300 మందికి ఈసీజీ,2 డిఇకో, షుగర్ ,బీపీ, కంటి పరీక్ష లతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అతిథులను శాలువా మెమెంటాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, డాక్టర్ రవితేజ, ఎస్సై సుజిత్ రెడ్డి , పరమేశ్వర చారి సయ్యద్ అహ్మద్, ఎలుక రాజు సదానందం, రాజ్ కుమార్, అరెల్లి వెంకటస్వామి, చాతల సదానందం, యుగంధర్ గుడికందుల సురేష్, బొనగాని రమేష్, సిరిమల్లె శ్రీనివాస్, నాగేందర్, శోభ ,భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ

ధర్మసాగర్, మే 10 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి భార్యాభర్తలకు బట్టలను అందజేశారు. గ్రామంలో తొలి దశలో 38 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే 20కి పైగా ఇండ్లు పూర్తయ్యాయి. వీటిలో 10 మంది లబ్ధిదారులు గృహప్రవేశం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నెల 15వ తేదీన మరో 60 ఇండ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేయనున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించి గ్రామంలో భారీ బహిరంగ సభను కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, వార్డు సభ్యులు శ్వేతా సాగర్, మాజీ ఉపసర్పంచ్‌లు బిక్షపతి, అన్నము లక్ష్మీనారాయణతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన

కాజీపేట్ మండల్ మే10(ప్రభాతవార్త)



పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ ఇంపీరియల్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విక్రాంతరావు నిన్న రాత్రి గుండెపోటుతో మరణించారని తెలుసుకొని వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి న 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్, సందెల. విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న, సురేందర్, ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆచార్య వెంకటనారాయణకు శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 10 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్రపు విశ్రాంత ఆచార్యులు ఆచార్య కూరపాటి వెంకట్‌నారాయణ ను కేయూ ఎన్జీవో సంఘం బాధ్యులు తాటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానంచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకతీయ వస్త్ర పరిశ్రమను వీడియో ద్వారా ప్రారంభించిన మోడీ.

### వరంగల్లులో పారిశ్రామిక విప్లవం. వేలాది ఉద్యోగాలు.

గీసుగొండ ప్రభాతవార్త..

వరంగల్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం హైదరాబాదు నుంచి వీడియో విధానములో ప్రధానమంత్రి మహా సమీకృత వస్త్రప్రాంతము దుస్తుల తయారీ ప్రధానమంత్రి మిత్ర ఉద్యానవనంలో భాగమైన కాకతీయ మహా వస్త్ర



పార్కును లాంచనంగా ప్రారంభించారు. ప్రధానమంత్రి మిత్రవిద్యానవనం ద్వారా నూలు వడకడం నుంచి దుస్తుల తయారీ వరకు ఒకే చోట సమీకృత సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి .దీనితో వేల కోట్ల పెట్టుబడులు 2 లక్షలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.చేనేత, మగ్గం కార్మికులకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి లభించనుంది దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మిత్ర వుద్యానవనాలు ఏడు మంజూరు చేయగా తెలంగాణలో వరంగల్ కు మాత్రమే దక్కడం విశేషం.5 ఎఫ్ దృక్పథం పొలం నుంచి నారకు,నార నుంచి కర్మాగారానికి, కర్మాగారం నుంచి వస్త్ర శైలికి విదేశాలకు అనే లక్ష్యంతో ఈ పార్కును అభివృద్ధి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి,స్థానిక సంస్థలు వైవి గణేష్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ్ రెడ్డి ప్రాంతీయ నిర్వహకులు స్వామి, తహసిల్దార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ లో వేసవి శిక్షణ శిబిరం

కేసముద్రం, మే 10, ప్రభాతవార్త

కేసముద్రం స్టేషన్ హై స్కూల్లో ఈనెల 11 నుండి 15 రోజులపాటు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని పాఠశాల హెచ్ఎం బందెల రాజు తెలిపారు. ఈ శిబిరంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు100 మందికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల కు స్నాక్స్, నోటుబుక్స్, అవసరమైన స్టేషనరీ అందిస్తున్నామని అన్నారు. ఈ శిబిరంలో కుట్లు, అల్లికలు,చిత్రలేఖనం, కథలు చెప్పడం,ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్, గణిత మోడల్లింగ్, సైన్స్ ప్రయోగాలు, సంగీతం, నృత్యం మాక్ పార్లమెంట్ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ



## ప్రజల వినతులపై తక్షణ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి మే10 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటన ద్వారా



తెలిపారు.ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే డివిజన్ స్థాయి ప్రజావాణి ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కి జిల్లా స్థాయి సమస్యల పై జిల్లా స్థాయిలో,వివిధ మండల ప్రజలు రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జిల్లా స్థాయి అధికారులు జిల్లా స్థాయిలో,డివిజన్ స్థాయి అధికారులు డివిజన్ స్థాయిలో జరిగే ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై, ప్రజల వినతులను స్వీకరించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఈనెల 12న టీజీ ఎడ్‌సెట్ -2026

ఎడ్యుకేషన్ కేయూ, మే 10 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో టీజీ ఎడ్‌సెట్ -2026 ను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు టీజీ ఎడ్‌సెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ భౌతికశాస్త్ర ఆచార్యులు ఆచార్య వెంకటరామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 35,600 అప్లికేషన్లు వచ్చినట్టు అందులో 29,441 మంది మహిళా అభ్యర్థులు, 6,155 మంది పురుషుల అభ్యర్థులు, నలుగురు ట్రాన్స్ జెండర్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 16జోనల్ టెస్ట్‌సెంటర్ లు ద్వారా 59పరీక్ష సెంటర్లలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తామని ఎడ్‌సెట్ కన్వీనర్ ఆచార్య వెంకటరామిరెడ్డి ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## ఆర్ట్స్‌కళాశాల అధ్యాపకునికి అమెరికా యూనివర్సిటీ ఆహ్వానం..!

ఎడ్యుకేషన్ కేయూ, మే 10 ప్రభాతవార్త :

హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డికి అమెరికాలోని ఎరోడెక్స రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి అంతర్జాతీయ సదస్సులో పాల్గొనుటకు ఆహ్వానం అందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికాలో ఈనెల28, 29 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో మీడియా అధ్యయనాలు, డిజిటల్ కమ్యూనికేషన్, సమకాలీన జర్నలిజం ధోరణులపై డాక్టర్ ఆదిరెడ్డి తన పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారని ఆమె వెల్లడించారు. అంతర్జాతీయస్థాయి విద్యావేదికపై కళాశాల అధ్యాపకునికి ఆహ్వానంఅందడం కళాశాలకు గర్వకారణమని ప్రొఫెసర్ జ్యోతి పేర్కొన్నారు.డాక్టర్ ఆదిరెడ్డి జర్నలిజం రంగంలో చేస్తున్న పరిశోధనలు, విద్యాసేవలు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం ఆనందదాయకమని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డాక్టర్ ఆదిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.






## భక్తాంజనేయ సమేత శివాలయ పునర్నిర్మానానికి విరాళం అందజేత.

### పత్తిపాక లావణ్య చంద్రశేఖర్ దంపతులు 20116

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలములోని మచ్చాపూర్ గ్రామ పురాతన భక్తాఆంజనేయ సమేత శివాలయం శిదిలావస్థలో ఉండగా గ్రామస్థులు ఆలయ పునరనిర్మాణం చేపట్టారు. అందుకుగాను గ్రామానికి చెందిన పత్తిపాక



లావణ్య చంద్ర శేఖర్ దంపతులు (20116)ఇరవై వేల నూట పదహారు రూపాయలను ఆలయ చైర్మెన్,శాశ్వత పురోహితులు దూపం మ్నర రాజుకు ఆదివారం అందచేశారు . ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ శివుడు, ఆంజనేయ స్వామి ఒకే గర్భగుడిలో కలిసి ఉన్న ఆలయాలు ఎక్కడ ఉన్నట్లు ఆనవాళ్లు లేవని అన్నారు. మచ్చాపూర్ గ్రామం లో కాకతీయుల కాలంలో పాల రాతి శివలింగం తో కూడిన, హనుమాన్ విగ్రహాన్నీ పడమర ముఖ ద్వారం తో ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ విధమైన నిర్మాణమే మచ్చాపూర్ శివాలయానికి ఒక ప్రత్యేకత. దీనిని పునర్ నిర్మించడం వల్ల గ్రామ ప్రజలకు శుభం జరుగుతుంది అని ఆలయ పురోహితులు అన్నారు.ఈ కార్యక్రమములో పత్తిపాక రవీందర్, వేల్పుల సురేశ్, లక్కర్స్ రవికుమార్, పత్తిపాక రఘు, పెరుమాండ్ల ప్రవీణ్, మర్రి రాజలింగం, వెంకటేశ్వర్లు, ఆగయ్య,అనిల్, పిఆర్ పి,సునీల్, రాజు,రాజేంద్ర ప్రసాద్,మహేష్,ప్రశాంత్, కుమారస్వామి, సూరయ్య, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కే ఎం టి పి లో పరిశ్రమల పనితీరు పరిశీలించిన కేంద్ర జౌళి శాఖ కార్యదర్శి. "నీలం షమీ రావు "

గీసుగొండ మే 10 ప్రభాత వార్త.

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని శాయంపేటలో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లోని పరిశ్రమల పనితీరును భారత ప్రభుత్వం జోలి పరిశ్రమల శాఖ కార్యదర్శి నీలం షమీ రావు పరిశీలించారు.. టెక్స్టైల్ పార్కులో కిటెక్స్, యంగ్ వన్, గణేష్ ఇండస్ట్రీస్ సంస్థలను సందర్శించి ఉత్పత్తి కార్యకలాపాలు, నిర్వహణ సామర్థ్యము, కార్మికుల సంక్షేమ చర్యలు, పారిశ్రామిక అభివృద్ధిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఉత్పత్తి సామర్థంపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ అధికారులు ప్రశంసలు అందించారు.పరిశ్రమల అభివృద్ధితోపాటు,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి ఈ ఇండస్ట్రీలు దోహదపడు; తున్నాయని అభినందించారు. ఈ పరిశ్రమల పరిశీలన కార్యక్రమానికి టీఎస్ఐఐసి ఎండి శశాంక్,జిల్లా కలెక్టర్ డాక్టర్: సత్య శారద ఆర్డీవో సుమ , రమేష్ పరిశ్రమల శాఖ జడ్ఎం.స్వామి. తహసిల్దార్లు రియాజుద్దీన్, టి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులపై కలెక్టర్ సుమోటో చర్యలు..!

**- ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం**

**- అదనపు బరువు డిమాండ్‌లో చర్యలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2025-26లో వరి కొనుగోలు ప్రక్రియ సందర్భంగా రైతులు, రవాణాదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సుమోటోగా స్పందించి జిల్లాలోని సిఎంఆర్ కేటాయింపు పొందిన రైస్ మిల్లర్లకు ప్రాథమిక షరతులతో కూడిన ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. శ్రీ మిత్ర ఆగ్రో ఇండస్ట్రీస్, చిన్నరాంచర్ల, బచ్చన్నపేట మండలం, అలాగే సోమేశ్వర ఇండస్ట్రీస్, జనగామ మండలంలోని చిటకోడూరు మిల్లులపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 234 వరికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2.97లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 53,629 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు సుమారు రూ.42కోట్ల చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. అయితే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 20రోజులు గడిచినా, కొన్ని రైస్



మిల్లుల వద్ద వరి అన్‌లోడింగ్ ప్రక్రియ మందగించడంతో కొనుగోలు కేంద్రాల్లో వరినిల్వలు పెరిగి, అకాలవర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం, నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. కొన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన 41కిలోల బస్తాకు బదులుగా 42కిలోల బరువు డిమాండ్ చేయడం లేదా అదనపు తరుగు విధించడం, క్వాలిటీ కంట్రోల్ అధికారులు లేరనే కారణంతో లారీలను ఒకటి నుంచి రెండురోజుల పాటు నిలిపివేయడం, మిల్లర్ అక్‌నాలెడ్జ్‌మెంట్ జారీ చేయకుండా రైతుల చెల్లింపులను ఆలస్యం చేయడం, హమాలీలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించడం వంటి అంశాలు గుర్తించినట్లు తెలిపారు. లారీ మిల్లుకు చేరినప్పటి నుండి విడుదల చేసే వరకు గరిష్టంగా 12గంటలలోపు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీరోజు సాయంత్రం 6గంటలలోపు సంబంధిత పురోగతి నివేదికను జిల్లా పౌర సరఫరాల అధికారికి సమర్పించాలని తెలిపారు. ఈ ఆదేశాలను పాటించని రైస్ మిల్లర్లపై సిఎంఆర్ కేటాయింపుల రద్దు, బ్లాక్‌లిస్టింగ్, సెక్యూరిటీ డిపాజిట్ స్వాధీనం, క్రిమినల్ కేసులు నమోదు, అవసరమైతే రైస్ మిల్లుల స్వాధీనం వంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్నిరైస్ మిల్లులకు ఉత్తర్వుల ప్రతులు అందజేయాలని, ప్రతీ రైస్‌మిల్ గేటువద్ద ప్రదర్శించేలా చూడాలని జిల్లా పౌర సరఫరాల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో సంయుక్త తనిఖీలు నిర్వహించి 48గంటల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. అవసరమైన పోలీసుసహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆమరణదీక్ష చేపడుతా

**- పాత పెన్షన్ అమలు చేయాలి**

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి**

జనగామ టౌన్, మే 10 ప్రభాతవార్త :

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆమరణ దీక్ష చేపడుతానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పీఆర్‌టీయుటీఎస్ జనగామ జిల్లాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వందశాతం ఉత్తీర్ణులైన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు "ప్రతిభ అవార్డ్స్" కార్యక్రమం జిల్లా అధ్యక్షులు కొల్ల మైపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్‌రెడ్డి, సుంకరి బిక్షంగౌడ్ తోకలిసి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 1, 2004 ముందుగా నోటిఫికేషన్ విడుదలై, అనంతరం నియామకం పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం మేమొ నంబర్ 57/4, 57/5లను జారీ చేసిందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం



ఇలాంటి ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. సీఎం, డిప్యూటీ సీఎం టీజీఇజెఏసీతో జరిగిన చర్చల్లో కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ అధికార యంత్రాంగం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ కోర్టులో ఎస్ఎల్‌పీ వేయడం సరైన చర్యకాదని అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని ఎస్ఎల్‌పీ ను వెనక్కి తీసుకొని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆమరణ దీక్ష చేపడతానని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ఎల్‌పీను వారం రోజుల్లో వెనక్కి తీసుకోకపోతే పీఆర్‌టీయు టీఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర్ బిక్షంగౌడ్, పీఆర్‌టీయు టీఎస్ జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా కబేళాకు తరలిస్తున్న మూగజీవాల పట్టివేత

**- ముగ్గురిపై కేసునమోదు**

**- వాహనం స్వాధీనం**

బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామశివారులో అక్రమంగా గోవులు, ఎద్దులను హైదరాబాద్ కబేళాకు తరలించేందుకు సిద్ధంచేసిన ఘటనను బచ్చన్నపేట పోలీసులు అడ్డుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ ఎ.శ్రీకాంత్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించగా, కబేళాకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన



మూడు ఆవులు, ఆరుఎద్దులను గుర్తించి రక్షించారు. అలాగే రవాణాకు ఉపయోగిస్తున్న అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులైన నజీర్, ఉస్మాన్, రౌఫ్‌లపై కేసునమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు. నిందితుడు నజీర్‌పై గతంలో కూడా ఇలాంటి కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. రక్షించబడిన మూగజీవాలను సంరక్షణ కోసం కొలనుపాక జైన్‌ట్రస్ట్ నిర్వహిస్తున్న గోశాలకు తరలించారు. మూగజీవాల అక్రమ రవాణా నిషేధించబడిందని, ఇలాంటి ఘటనలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని బచ్చన్నపేట పోలీసులు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనగామ వార్త



# వ్యవసాయ మార్కెట్‌లో వర్షానికి తడిసిన ధాన్యం రాశులు



జనగామ, మే 10 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం అకస్మాత్తుగా కురిసిన వర్షం కారణంగా ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. మార్కెట్ యార్డులో రైతులు అమ్మకానికి తీసుకువచ్చిన వేలాది క్వింటాళ్ల ధాన్యాన్ని తాత్కాలికంగా టార్పాలిన్‌లతో కప్పి రక్షించే ప్రయత్నం చేశారు. కాగా, భారీ గాలులతో కూడిన వర్షం పడటంతో పలుచోట్ల ధాన్యంరాశులు నీటిలో తడిసిపోయాయి. ఐతే ధాన్యం



తడవడంతో నాణ్యత తగ్గిపోతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తంకాగా, ఇప్పటికే కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతోందని, ఇప్పుడు వర్షంవల్ల మరింత నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. మార్కెట్‌లో సరిపడా గోదాములు, శాశ్వత షెడ్లు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. వర్షం ఆగిన వెంటనే రైతులు తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కాలినడకన కొండగట్టుకు హనుమాన్ మాలధారులు

బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన హనుమాన్ మాలధార సాములు ఆదివారం భక్తిశ్రద్ధలతో కాలినడకన కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి బయలుదేరారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. "రామలక్ష్మణ జానకి జైబోలో హనుమాన్ కి" అంటూ భక్తులు భజనలు చేస్తూ ఊరేగింపుగా ప్రయాణం ప్రారంభించగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు చేతుల్లో జెండాలుపట్టుకుని స్వామి నామస్మరణతో కొండగట్టు ప్రయాణం కొనసాగించారు. గ్రామ పెద్దలు, యువకులు, భక్తులకు శుభాకాంక్షలు తెలియచేసి సాగనంపారు.

# అకాల వర్షాలతో అన్నదాతలు కుదేలు

**పండిన పంట వర్షార్పణం..లబోదిబో మంటున్న అన్నదాతలు**

**-ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నదాతల వేడుకలు**

నల్లబెల్లి, మే 10, ప్రభాతవార్త

ఆరుకాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు అన్ని కష్టాలే అనే నానుడికి నిదర్శనం శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం గాలి దుమారం రుజువు చేసింది. ఓ పక్క



వంటచెల్లతోపాటు రహదారులపై ఆరబోసిన మొక్కజొన్న వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం కావడంతో ఆ పంటను కాపాడలేక రైతన్న అనేక విధులు పడుతుంటే మరోపక్క అకాల వర్షం అన్నదాతలను కన్నీటి



పర్యంతంలోకి నెట్టేసింది. వరంగల్ జిల్లా నల్లబెల్లి



మండలం లోని శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పాటు గాలి దుమారంతో రైతన్నలు అతలాకుతలమయ్యారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలోని ఓ పక్క మొక్కజొన్న మరో పక్క వరి ధాన్యం ఈ అకాల భారీ వర్షానికి పంట అంతా నీట మునిగింది. మొక్కజొన్న, వరి ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయిన సంఘటన



అన్నదాతలను కంటతడి పెట్టించింది. గాలి దుమారంతో పంటపై కప్పిన తార్పోలిన్లు సైతం కొట్టుకపోయి ఆరబోసిన ధాన్యంతో పాటు బస్తాలలో నింపిన ధాన్యం సైతం పూర్తిగా తడిసిపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క కొనుగోలు ఆలస్యం కావడంతో ధాన్యాన్ని తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోపక్క తరలించిన మొక్కజొన్న దిగుమతులు సరిగా కాక రోజుల తరబడి వాహనాల్లోనే ఉండడం పట్ల రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. వేల క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ఆలస్యం కావడంతో. రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి సకాలంలో వరి ధాన్యం తో



పాటు మొక్కజొన్నను కొనుగోలు చేసి తరలించడం తోపాటు. అకాల వర్షంతో నీట



మునిగిన పంటను ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవాలని రైతన్నలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మక్కల కొనుగోళ్లలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బేసరతుగా రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో తడిసిన మొక్కజొన్నలను సైతం ప్రభుత్వమే బాధ్యత వహించి కొనాలని కోరారు. ఆదివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మొక్కజొన్న రైతుల ఇబ్బందులను కొనుగోళ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 7వేల ఎకరాలలో మొక్కజొన్నలు పండించారని సుమారు మూడు



లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ప్రభుత్వ యంత్రాంగానికి అంచనా ఉన్న అందుకు సరిపడా కొనుగోలు కేంద్రాలను యంత్రాంగాన్ని గోదాములను సిద్ధం చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. కావాలనే రైతుల మొక్కజొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తూ పరోక్షంగా ప్రైవేటు వ్యాపారులకు దళారులకు వత్తాసు పలికి రైతులకు మద్దతు ధర రాకుండా చేస్తుందని, నెలరోజులపైగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు మక్కజొన్నలను కుప్పలు పోసి బస్తాలు నింపి కుటుంబానికి దూరంగా మార్కెట్లోనే రోజుల తరబడి గడుపుతూ నరకయాతన అనుభవిస్తున్న ప్రభుత్వానికి కనీస చలనం లేకపోవడం ఆందోళనకరమన్నారు. దీనికి తోడు అకాల వర్షాలు రైతులను మరింత భయాందోళనకు గురిచేస్తున్నాయని ఇప్పటికే కొన్నిచోట్ల అకాల వర్షాలకు రైతుల మొక్కజొన్నలు తడిసాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మొక్కజొన్న రైతులను ఆదుకోవడానికి తక్షణమే రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేకపోతే రైతులకు జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, ఎం సి పి ఐ (యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నర్సంపేట, మే 10, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో ఆదివారం మహా కుంభాభిషేకం సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బాధిత కుటుంబానికి ఆటో యూనియన్ సభ్యుల సహాయం



ఖానాపురం, మే 10, ప్రభాతవార్త

న్యూ గణేష్ ఆటో యూనియన్ సభ్యుడు పార్ల సతీష్ అమ్మ దశ దిన కర్మకు యూనియన్ సభ్యులు కలిసి పరామర్శించారు. అనంతరం యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో యూనియన్ అధ్యక్షులు రంగు కుమార్, ఉపాధ్యక్షులు మదత బిక్షపతి, కార్యదర్శి కందిగ రాంబాబు, కమిటీ సభ్యులు అజీజ్ పాషా, మాజీ అధ్యక్షుడు మాయల ఏకాంబరం, వాయిస్ వెంకటేష్, ఇబ్రహీం, ఏకాంబరం, ప్రభాకర్, అనిల్, తోటి సభ్యులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభించిన కౌన్సిలర్



నర్సంపేట, మే 10, ప్రభాతవార్త

పట్టణంలోని 17వ వార్డు పరిధిలో గల ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్‌అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్‌లో అన్ని సౌకర్యాల కల్పన దిశగా తాము పనిచేస్తున్నామని, త్వరలోనే పేరుకుపోయిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మిర్జా మసూద్ అలీ బేగ్, కాంగ్రెస్ నాయకులు గుడికందుల సంతోష్, మాజీ ఎంపీటీసీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి విద్యార్థులకు సమ్మర్ క్యాంపు

దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా దుగ్గొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 11 నుంచి 25 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న 14 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చన్నారు. మొత్తం వంద మందికి అవకాశం ఉంటుందన్నారు. ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుగ్గొండిలో పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుండి 11 గంటల వరకు క్యాంపు ఉంటుందన్నారు. మే 11న ఉదయం 11 గంటలకు నిర్వహించే ప్రారంభోత్సవానికి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, హాజరుకావాలన్నారు.

# అమ్మకు భూదేవంత ఓర్పు

### డి.ఎస్.పి గడ్డం సదన్ కుమార్

### ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

### రేగొండలో జనహిత చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం



**రేగొండ మే 10 ప్రభాతవార్త :** నన్ను కన్న నా కన్నతల్లి తో పాటు మాతృమూర్తులు అందరికీ భూదేవి అంత ఓర్పు, సహనము ఉంటాయని, ఈ విషయాన్ని ఎప్పుడో మన పూర్వీకులు మనకు చెప్పారని ఇటీవల డీఎస్పీ ప్రమోషన్ పొందిన రేగొండ మండల కేంద్రానికి చెందిన గడ్డం సదన్ కుమార్ తెలిపారు. ఆదివారం సదన్ కుమార్ స్వస్థలం రేగొండ మండల కేంద్రంలోని ఆయన ఇంటి ఆవరణంలో మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కన్నతల్లి గడ్డం సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సోదరుడు గడ్డం సుధాకర్ ను చైర్మన్ గా చేస్తూ జనహిత చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పదిమంది వికలాంగులకు వీల్ చైర్లను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డి.ఎస్.పి సదన్ కుమార్ మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితమే పేదరికంలో ఉన్న ఏడుగురు సంతానాన్ని ఎలాంటి ఇబ్బందులు కలకుండా పెంచి పోషించిన నా కన్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మేము ఇంతటికి ఎదగడానికి కారణం నా కన్న తల్లిదండ్రులతో పాటు, నా చుట్టుపక్కల వారు, గ్రామస్తులు, స్నేహితులందరూ నాకు సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనహితా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మా ఇంటి వద్ద ట్యుటోరియల్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ట్యూటర్ ఉంటారని, విద్యార్థులంతా ఇక్కడికి వచ్చి చదువుకోవాలని సూచించారు. యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. ముందు ముందు రోజుల్లో ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలందరికీ ఏదో రకంగా సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు. అనంతరం డిఎస్పి సదన్ కుమార్ కు పలువురు గ్రామస్తులు శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు హైకోర్టు జిపి గడ్డం వీరు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జిపి బోట్ల సుధాకర్, పరకాల డిగ్రీ కళాశాల లెక్చరర్ మోరే అశోక్ , రేగొండ ఎస్సై దాసరి సుధాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షులు కోలెపాక బిక్షపతి, రేగొండ ఉపసర్పంచ్ వెల్దండి నరేష్, మాజీ సర్పంచ్ ఏడునూతుల విజయేందర్ రెడ్డి, నాయకులు మనోహర్ రెడ్డి, కోలేపాక సాంబయ్య, మైస సంజీవ్, పసుల రత్నాకర్, గజ్జల పైడి, మైస సురేందర్, సకినాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు రాజకీయ రంగు పులమొద్దు

### స్వామికి నేను సేవకురాలిని మాత్రమే

### తాము ఎప్పుడూ విచక్షణారహితంగా ప్రవర్తించలేదు

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి

**భూపాలపల్లి టౌన్, మే 10, ప్రభాతవార్త:** దేవాలయాలపై రాజకీయాలు చేయడం తగదని, దేవుళ్లపై రాజకీయం చేసే వారికి పుట్టగతులు ఉండవని వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత పట్టణ అభివృద్ధి వేగంగా సాగుతున్న సమయంలో 2022లో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సంకల్పంతో మంజూర్‌నగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టామని తెలిపారు. తిరుపతికి వెళ్లలేని భక్తులకు కలియుగ దైవం దర్శనం కల్పించాలనే ఉద్దేశంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ప్రజల సహకారం కోరామని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్మాణం పూర్తవ్వాలని తాను 23 నెలల పాటు ఉడికిన ఆహారం కూడా తీసుకోకుండా దీక్ష చేపట్టినట్లు పేర్కొన్నారు. కేవలం 14 నెలల్లోనే ఆలయ నిర్మాణం పూర్తి చేసి స్వామివారి ప్రతిష్ఠాపన నిర్వహించామని తెలిపారు. ఆలయ నిర్మాణం అనంతరం మొక్కు తీర్చుకునేందుకు భూపాలపల్లి నుంచి తిరుపతివరకు పాదయాత్ర చేసినట్లు చెప్పారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత గెలిచినవారు ఆలయంపై రాజకీయాలు ప్రారంభించారని ఆరోపించారు. ఆలయానికి సంబంధించి హైకోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భక్తుల విరాళాల్లో ఒక్క రూపాయి కూడా తాము ముట్టలేదని, కాంగ్రెస్ నాయకుడు అనిల్‌ను శాశ్వత ధర్మకర్తగా నియమించామని తెలిపారు. అనైతికంగా ఆలయ కమిటీని ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ, దానికి నిరసన తెలిపేందుకే ఆలయానికి వెళ్లామని స్పష్టం చేశారు. తాము ఎప్పుడూ విచక్షణారహితంగా ప్రవర్తించలేదని, ఆలయం మాదని కూడా ఎప్పుడూ చెప్పలేదన్నారు. కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆలయం వద్ద జరిగిన ఘటన బాధాకరమని, మహిళా నాయకురాలిననే కనీస గౌరవం కూడా లేకుండా తీవ్రవాదిలా బలవంతంగా అరెస్టు చేసి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నారని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆమె, పెత్తనం కాదు.. స్వామికి నేను సేవకురాలిని మాత్రమే అని పేర్కొన్నారు. తాము తప్పు చేసి ఉంటే భగవంతుడి శిక్షకు సిద్ధమని అన్నారు. ఆలయాలకు రాజకీయ రంగు పులమొద్దని, అనేక దేవాలయాలు దూపదీప నైవేద్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో మరో తిరుపతిని తలపించేలా అభివృద్ధి చెందిన ఆలయంపై కుట్రలు చేయడం బాధాకరమన్నారు. దేవుని సాక్షిగా జరిగిన ఈ ఘటనకు దైవమే సమాధానం చెబుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు, వెంకటేశ్వర స్వామి భక్తులు, యువ నాయకులు, మహిళా నాయకులు, గండ్ర దంపతుల అభిమానులు పాల్గొన్నారు..

# నేత్రపర్వంగా హనుమాన్ మాలాధారణ భక్తుల నగర సంకీర్తన

### పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు..

### అన్ని దేవాలయాల్లో పూజలు...

**గణపురం, మే 10, ప్రభాతవార్త** గణపురం మండల కేంద్రంలో హనుమాన్ మాల ధారణ భక్తులు ఆదివారం నగర సంకీర్తన నేత్రపర్వంగా నిర్వహించారు. మొదట హనుమాన్ కు ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరించి నగర సంకీర్తన ప్రారంభించారు. దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం నుండి సాయిబాబా దేవాలయం మీదుగా నగర సంకీర్తన ప్రారంభించారు. పురవీధుల గుండా హనుమాన్ మాలాధారణ భక్తుల నృత్యాల మధ్య ఘనంగా కొనసాగింది. నగర సంకీర్తన సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. చివరగా శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి నగర సంకీర్తన కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అన్ని కుటీరాల గురుస్వాములు, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.





## జయశంకర్ వార్త

# రోడ్డు పూర్తయ్యేదెప్పుడో....

**మొగుళ్లపల్లి, మే 10, ప్రభాత వార్త:** ఇస్సిపేట నుండి చింతలపల్లి వరకు 100 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు సెప్టెంబర్ నెలలో శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో చింతలపల్లి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి.



# ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### వికలాంగుల సమస్యల పరిష్కారానికి పోరాట కార్యాచరణ

### అవసరం : జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్

**అడ్డగూడూరు, మే 10 (ప్రభాత వార్త)**



:ఈ నెల 29, 30, 31 తేదీలలో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో నిర్వహించిన ఎన్‌పీఆర్‌డీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల వ్యాప్తంగా వికలాంగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల సర్టిఫికెట్ పొందిన మూడు సంవత్సరాలు గడిచినా పెన్షన్లు మంజూరు కావడం లేదని, ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఇంకా చాలామంది వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు, యూడీఐడీ కార్డులు అందలేదని పేర్కొంటూ, వాటిని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఐదు శాతం వికలాంగుల కోటా ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు లభించడం లేదని విమర్శించారు. అర్హులైన వికలాంగులకు ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో గతంలో 150 రోజుల పని కల్పించే అవకాశం ఉండేదని, ప్రస్తుతం పని కల్పించకపోవడంతో వికలాంగులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేకంగా తగిన పనులు కల్పించి, ఉపాధి హామీ పథకంలో 150 రోజుల పని, రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ హక్కుల పోరాటాల కార్యాచరణ రూపొందించేందుకు యాదగిరిగుట్టలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిత్తలూరి శ్రీహరి, గట్టుసింగారం గ్రామ అధ్యక్షులు మద్ది వీరయ్య, ప్రధాన కార్యదర్శి కేశపోయిన రవి, ఉపాధ్యక్షులు వల్లపు లింగమయ్య, సహాయ కార్యదర్శి జంపాల సోమనరసయ్య, కోశాధికారి అలువాల మంజుల, నిమ్మల వెంకన్న, వేముల రాములు, మధ్య లింగమ్మ తదితరులు పాల్గొన్నారు

# కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం గంగమ్మతల్లి

**-విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం**

**-నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం**



**చిన్నగూడూరు,మే10,ప్రభాతవార్త:**
చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఆకేరు వాగు ఒడ్డున వెలసిన మహిమాన్విత దివ్య శక్తి గంగమ్మ తల్లి అందరిని చల్లగా చూసే తల్లి గంగమ్మ ఎన్నో సంవత్సరాల క్రితం ఆకేరు వాగు ఏటిలో వెలసిన నాటి నుండి నేటి వరకు పూజలు అందుకుంది. గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఆలయం కొట్టుకపోయి శిథిలావస్థకు చేరింది.

**-గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం:**

ఆకేరు వాగుకు వచ్చిన భారీ వరదల వలన ఆలయం ధ్వంసం అయి ఆ తల్లి విగ్రహం శిథిలావస్థకు చేరింది. దీంతో మరల గంగమ్మ తల్లిని పునఃప్రతిష్ట కోసం ఆలయ కమిటీ యాదవ సంఘం ఆలయ పునర్నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఆలయ నిర్మాణం కోసం గ్రామస్తుల, దాతల నుండి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. నేడు శ్రీగంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం గణపతి పూజ అంకురార్పణ కార్యక్రమం, మంగళవారం తల్లికి జలాభిషేకం, బుధవారం తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, గురువారం రోజున తల్లికి బోనాలు చెల్లింపు కార్యక్రమాలతో ఉత్సవాలు జరుగనున్నాయి.

**-ఊయల కడితే పండంటి సంతానం:**

సంతానం కోసం భక్తులు మొక్కుకొని గంగమ్మ తల్లి ఆలయంలో ఊయలతో ముడుపు కడితే కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఆ తల్లి దీవిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా తొలకరి వర్షాల సమయంలో రైతులు ఆ తల్లిని మొక్కి వ్యవసాయ పనులు ప్రారంభించడం ద్వారా పాడిపంటలు సమృద్ధిగా ఉండి పంట దిగుబడి బాగా వస్తుందని రైతుల నమ్మకం.

# మాతృ దినోత్సవ వేడుకల్లో వృద్ధ మహిళలకు సన్మానం

**బయ్యారం,మే10,ప్రభాతవార్త:**
బయ్యారం మండలకేంద్రంలో మాతృ దినోత్సవ వేడుకల్లో వృద్ధ మహిళలతో మమేకమై ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆరుకట్ల భద్రమ్మ, రామసాని పిచ్చమ్మ లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ కార్మిక సమాఖ్య అధ్యక్షురాలు నందిపాటి భవాని మాట్లాడుతూ నిస్వార్థమైన ప్రేమకు నిలువుటద్దం అమ్మ ప్రేమ అన్నారు. బిడ్డల ఎదుగుదల కోసం తన జీవితాన్నే దారబోసే ప్రతి తల్లికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. మాతృమూర్తుల పట్ల గౌరవం, ప్రేమను చాటేలా నిర్వహించిన కార్యక్రమం స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కొండపల్లి లక్ష్మి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, కాసం ఉప్పల్ రెడ్డి, భద్రమ్మ, నలబోలు, లీలావతి, ఆకునూరి సూర్యనారాయణ, నాదేండ్ల పద్మ, తాటి జనార్ధన్, రామగిరి వెంకటేశ్వర్లు, పెద్ద బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# ఫౌండేషన్ డే కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన

**మహబూబాబాద్ టౌన్,మే10,ప్రభాతవార్త:**



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి నిర్వహించనున్న ఫౌండేషన్ డే కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సత్యనారాయణ మూర్తి ఆదివారం పరిశీలించారు. జిల్లాలోని మరిపెడ, నెల్లికుదురు పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి తలపెట్టిన శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా పీఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ సీతారాంపురం, పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ నెల్లికుదురు పాఠశాలల్లో నిర్వహించనున్న వేసవి తరగతుల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యేల చేతుల మీదుగా నిర్వహించనున్న ఈ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి, మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు విజయకుమారి, ఏఎస్ఓ సంతోష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## మోదీ సభకు రామగుండం నుంచి భారీ తరలింపు

**-ప్రత్యేక రైళ్లలో ఉత్సాహంగా బయలుదేరిన బీజేపీ శ్రేణులు**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ రోజు నిర్వహించనున్న ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గం నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఉదయం నుంచే కాషాయ సందడి నెలకొంది. ప్రత్యేక రైళ్లలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో సభకు బయలుదేరారు. మోదీ... మోదీ... నినాదాలతో స్టేషన్ పరిసరాలు మార్మోగగా, యువతలో ప్రత్యేక ఉత్సాహం కనిపించింది. పార్టీ జెండాలు, నినాదాలతో కోలాహల వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, బల్మూరి వనిత, కోమల మహేష్, కాసిపేట శివాజీ, మహావాది రామన్న, నరహరి, నవీన్, సంజీవ్, అడ్డూరి రాజేష్, రాజు, చుక్కల ఎములు, కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## గ్రావెల్ రోడ్డు బిల్లుల్లో అవినీతి ఆరోపణలు

**-రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు లంచాలు తీసుకున్నారంటూ ఆరోపణలు**

**మరిపెడ, మే 10;(ప్రభాత వార్త):**



మరిపెడ మండలంలోని బాల్యా తండా గ్రామపంచాయతీకి చెందిన జరుపల విజయ్ నాయక్ ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ పథకం కింద గ్రావెల్ రోడ్డు పనులను ఆగస్టు 2025లో చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని రైతులకు రాకపోకల ఇబ్బందులు తలెత్తడంతో కేవలం నెల రోజుల్లోనే పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.అయితే పనులు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు తనకు సంబంధించిన బిల్లులు క్లియర్ కాలేదని జరుపల విజయ్ నాయక్ ఆరోపించారు. అదే సమయంలో ఇతర గ్రామపంచాయతీలలో పనులు చేసిన వారికి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు లంచాలు తీసుకొని బిల్లులు క్లియర్ చేశారని ఎంజీఎన్ఆర్ ఇజిఎస్‌లో ఈసీగా పనిచేస్తున్న భూక్యా నెహ్రూ నాయక్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ విషయమై పలుమార్లు జిల్లా కలెక్టర్, డీఆర్డీఓ, ఎంపీడీవోలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా భూక్యా నెహ్రూ నాయక్ తన భార్య భూక్యా శకుంతల పేరుతో ఎల్లంపేట, భూక్యతండా, సోమ్లా తండా ప్రాంతాల్లో బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు.తాను పూర్తి చేసిన గ్రావెల్ రోడ్డు పనుల వద్దకు స్థానిక ఎంపీడీవోకు సమాచారం ఇవ్వకుండా వెళ్లి ఫోటోలు తీసి, ఇతరుల పేర్లపై బిల్లులు మంజూరు చేసినట్లు కూడా జరుపల విజయ్ నాయక్ పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జరుపల విజయ్ నాయక్ డిమాండ్ చేశారు.

## ఎడ్జర్ల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**మరిపెడ,మే10;(ప్రభాత వార్త);**



మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎడ్జర్ల సర్పంచ్ బాదావత్ లచ్చపతి మాట్లాడుతూ, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. గ్రామంలో ఎక్కడ ఏమి జరిగినా వెంటనే గుర్తించి సమాచారాన్ని సేకరించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇకపై గ్రామం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో జరిగే మంచి, చెడు సంఘటనలను గుర్తించడంలో ఇవి సహాయపడతాయని తెలిపారు. ఎలాంటి క్రైమ్ జరిగినా పోలీసులకు విచారణలో సీసీ కెమెరాల ఫుటేజ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు మల్లెపంగు పుష్పాంజలి విజయ్, గ్రామపంచాయతీ కారోబర్ వేణుగోపాలచారి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల కిటకిట

**ధర్మపురి,ప్రభాతవార్త:**
వైశాఖమాసం,బహుళపక్షం పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో దేవాలప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.

# తొర్రూరు వార్త

## రెండు మండలాల స్థాయి

### విజేత కారేపల్లి బీసీ కాలనీ

### రన్నర్ ఆఫ్ గా నిలిచిన గేట్ కారేపల్లి

### క్రీడాకారులను అభినందించిన గుడిపూడి

*కారేపల్లి మే 10 ప్రభాతవార్త*

రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీల్లో యువకులు క్రీడా స్ఫూర్తితో ఆడి అందరి మనసులు గెలిచారని ఈ టోర్నీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిభ కనపరిచారని టోర్నీ నిర్వాహకులు ఎన్నారై గుడిపూడి తిరుమలరావు అన్నారు.గత రెండు వారాల నుండి గేట్ కారేపల్లి పెద్ద చెరువు సమీపంలో నిర్వహించిన రెండు మండల స్థాయి (సింగరేణి కామేపల్లి) క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిసాయి.ఫైనల్ మ్యాచ్ లో కారేపల్లి బీసీ కాలనీ, గేట్ కారేపల్లి తలపడగా!బీసీ కాలనీ మొదటి బహుమతితో విన్నర్గా,గేట్ కారేపల్లి రన్నర్ గా నిలిచాయి.మొదటి బహుమతిగా రూ.25 వేలు, ట్రోఫీ,ద్వితీయ బహుమతి రూ.15 వేలను సీనియర్ పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు.ఫైనల్ మ్యాచ్ కారేపల్లి బీసీ కాలనీ గేటు కారేపల్లి జట్ల మధ్య హోరా హోరిగా కొనసాగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కారేపల్లి బీసీ కాలనీ జట్టు 10 ఓవర్లలో92 పరుగులు సాధించారు. ఈ టీంలో వెంకటేష్ 60 పరుగులు సాధించడం విశేషం. గేట్ కారేపల్లి జట్టు 10 ఓవర్లలో 60 పరుగులు మాత్రమే చేయగలిగారు.32 పరుగుల తేడాతో బీసీ కాలనీ జట్టు గెలిచి విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా టోనీ నిర్వాహకులు గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ.. తన తల్లి గుడిపూడి వెంకటరావమ్మ జ్ఞాపకార్థం ఈ క్రీడా పోటీలను నిర్వహించామని,ప్రతి సంవత్సరం ఇదే విధంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు.టోర్నీలో పాల్గొన్న ప్రతి జట్టు క్రీడా స్ఫూర్తితో ఆడారని,యువత అధిక సంఖ్యలో క్రీడల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు.రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వస్తామని తిరుమలరావు తెలిపారు.ఆటల్లో గెలుపు ఓటములు సహజమని నిబంధనల కనుగుణంగా ప్రతి ఆటగాడు నడుచుకోవాలని సూచించారు.పోటీల్లో గెలుపు కంటే క్రీడాస్ఫూర్తితో ఆడటం ముఖ్యమని ఓటమి గెలుపుకు నాంది కావాలన్నారు.చదువుతో పాటు ఆటల్లోనూ రాణించడం ద్వారా క్రమశిక్షణ, నైపుణ్యం పెంపొందుతాయి. అన్నారు.ఆట నియమాలను పాటిస్తూ, ప్రత్యర్థుల పట్ల గౌరవంతో వ్యవహరించడం ఉత్తమ క్రీడాకారుడి లక్షణం. అని పేర్కొన్నారు ఆటలు జీవితంలో ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగిస్తాయి .క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అందరి మనసులు గెలవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూచ్యిట్టిబాబు,గుడిపూడి నరసయ్య దుగ్గినేని సత్యనారాయణ,జక్కుల కుమార్,కుసుమ, నాగరాజు,చెరుకూరి రామారావు,కంటగాని కమలాకర్, కంటగాని కిషోర్,భూక్యా విజయ్,సాయి,లాయర్ నరసింహ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

*నరసింహుల పేట మే 10 ప్రభాతవార్త*



మండలంలోని వస్త్రం తండా గ్రామపంచాయతీ పరిధిలోని అమర్ సింగ్ తండకు చెందిన గుగులోతు సిరి జ్యోతి కుమార్తె మోనిక అఖిల్ వివాహ వేదిక కార్యక్రమానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండకు ఉపాధి కూలీ ప్రాణం బలి

### రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి దిక్కెవరు...?

### ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించా.. ఎంపిడిఓ

### బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా.. సర్పంచ్

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*

మండుటెండ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. పనికెళితేనే ఆ కుటుంబానికి పొట్ట నిండుతుంది. పని కోసం హాజరు కూడా వేయించుకుంది. పని ముగించక ముందే మాయదారి ఎండకు ప్రాణం గాలిలో కలిసిపోవడంతో తల్లాడ దళిత వాడకు చెందిన కూడా తడికమళ్ళ తిరుపతమ్మ మరణంతో తల్లాడలో విషాదం నెలకొంది. అప్పటి వరకు కూలీలతో కలిసి ఇంటినుండి పని ప్రదేశానికి తోటి కూలీలతో వెళ్ళిన తిరుపతమ్మ విగతజీవిగా మారడంతో కూలీలు రోధిస్తున్న తీరు పలువురిని కలచివేసింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంతో పని ప్రారంభించక ముందు ఫొటో, పని ముగిశాక ఫొటో తీస్తేనే చేసిన శ్రమకు ఫలితం ఇస్తామని ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తిరుపతమ్మ తోటి కూలీలతో కలిసి హుషారుగా ఫొటో దిగడమే గాక పనిలో కూడా నిమఘ్నమైంది. ఒక్కసారే కళ్ళు తిరగడం, వాంతు కావడం ప్రాణాలు కలిసిపోవడం కూడా చకచకా జరిగిపోవడంతో ఆ కుటుంబానికి దిక్కేవరనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ మేరకు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పరీక్ష అనంతరం దహన సంస్కారాలు చేయగా పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించా.. ఎంపిడిఓ**

ఉపాధి పనికి వెళ్ళిన తడికమళ్ళ తిరుపతమ్మ మృతిచెందిన సంఘటనపై జిల్లా అధికారులకు నివేదిక సమర్పించానని ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు తెలిపారు. ఆమె హాజరు వేయించుకున్న విషయం, కుటుంబ స్థితిగతులు, కుటుంబ సభ్యుల వివరాలు కూడా తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే, డీఆర్‌డిఓ, డిప్యూటి సీఈఓలకు నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. ఆమె మరణం బాధాకరం అని ఎంపిడిఓ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఓ వెంట టెక్నికల్ అసిస్టెంట్ సునీత. టి. వేలాద్రి, రవి, పుల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం.. సర్పంచ్, ఉప సర్పంచ్..

ఉపాధి పనికి వెళ్ళి వడదెబ్బతో మృతిచెందిన తడికమళ్ళ తిరుపతమ్మ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించిన అనంతరం జరిగిన సంఘటనతో కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఆ కుటుంబానికి ఆమే పెద్ద దిక్కని ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారులతో మాట్లాడగా వారు కూడా స్పందించారని గుర్తు చేశారు.





## హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

*నరసింహుల పేట మే 10 ప్రభాతవార్త*

హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రూపులతండకు చెందిన బిఆర్ఎస్ నాయకురాలు నీల తల్లి భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి భౌతిక్యానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ పరామర్శ కార్యక్రమంలో నాయకులు రామన్న గౌడ్ లక్ష్మణ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### ఇరువురికి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసిన పోలీసులు

*కామేపల్లి, మే 10 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామ శివారులో ఆదివారం చోటు చేసు కుంది.అందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉ న్నాయి.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెం దిన డీసీఎం డ్రైవర్ సత్తి గోపితన వాహనం లో క్యాబిన్ లో అదే గ్రామానికి చెందిన పోతురాజు వెంకన్న, జక్కుల లింగయ్య, భయ్యా వీరస్వామి లను ఎక్కించుకొని ఇల్లందులో పాత ఇనుప సామాన్లు లారీలో లోడ్ చేయుటకు కూలీ పనికి తీసుకు వెళ్తున్నాడు.డ్రైవర్ గోపి డీసీఎం వాహనమును అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్తుండగా క్యాబిన్లో ఉన్న ముగ్గురు భయంతో నెమ్మదిగా నడపమని కోరినప్పటికీ అ తను వినిపించుకోలేదు.అతివేగంగా,అజాగ్రత్తగా వాహనం నడుపుతూ సడెన్ గా బ్రేక్ వేయడంతో క్యాబిన్లో ఉన్న పోతు రాజు వెంకన్న, జక్కుల లింగయ్య, భయ్యా వీరస్వామి ఎగిరి రోడ్డుపై కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 లో ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ పోతురాజు వెంకన్న (58) మృతి చెందా డు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య లక్ష్మీ ్మకాంత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఎస్సై పి.శ్రీకాంత్ సారధ్యంలో ఈ ప్రమాదానికి కారకుడైన డీసీఎం డ్రైవర్ సత్తి గోపి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కాని స్టేబుల్ జి.హరి తెలిపారు.





## పామాయిల్ తోట దహనంపై కేసు నమోదు

*అశ్వాపురం, ప్రభాతవార్త మే 10:*

అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలో పామాయిల్ తోట దహనంపై కేసు నమోదు చేశామని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.కుమ్మరిగూడెం గ్రామంలో పాయం రాజారావు అనే రైతు తన ప్రత్తి చేను ను నరికి నిప్పు అంటించటంతో ప్రక్కనే ఉన్న పాయం నరసింహారావు కు చెందిన పామాయిల్ తోట కూడా దగ్ధం అయి పూర్తి గా కాలిపోయింది.పామాయిల్ పంట తో పాటు తోటకు సంబంధించిన డ్రిప్ వ్యవస్థ,పైపులు కాలిపోయినది.ఇట్టి సంఘటనకు సంబంధించి సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతు పాయం నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# మక్కల కొనుగోలు కేంద్రం వద్ద బిఆర్ఎస్ నిరసన

*కొత్తగూడ, మే 10, ప్రభాత వార్త*

మండలంలోని ఓటాయి గ్రామంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.పంట అమ్ముకోవడానికి రెండు నెలలుగా రైతులు భార్య పిల్లలతో సహా కొనుగోలు కేంద్రం వద్దే పడిగాపులు కాస్తున్నారని, రైతుల ఇబ్బందులను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. నెల రోజులుగా రైతులు అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అధికారులతో ఫోన్లో మాట్లాడి వారి నిరక్ష్యాన్ని ఎండగట్టారు. అధికారుల నిరక్ష ్యం వల్ల గొనె సంచులు లేవంటూ కొనుగోళ్లు నిలిపివేయడంపై వేణు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు వల్ల ఇప్పటికే మూడుసార్లు మక్కలు తడిసిపోయాయని, రైతులకు జరుగుతున్న నష్టానికి బాధ్యులెవరని ప్రశ్నించారు.




అకాల వర్షాలతో, భగభగ మండే ఎండలతో రైతులు అల్లాడుతున్నారని, లారీలు రాకపోవడంతో మళ్ళీ మళ్ళీ కాంటాలు పెట్టాల్సి వస్తోందని, ఒక్కో రైతుపై అదనంగా రూ. 300 భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పంట పండించడానికి మూడు నెలలు పడితే అమ్ముకోవడానికి మరో మూడు నెలలు వేచి చూడాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్,జున్ను అశోక్, సురేష్ నాయక్, చింత అనిల్, ఈక కిషోర్, పస్తాం ఎల్లయ్య,దంజీ, జనగాం సారయ్య పాల్గొన్నారు.




# తెగిపడ్డ 11 కేవీ విద్యుత్ వైర్లు బూడిదైన మొక్కజొన్న పంట

*కొత్తగూడ, మే 10, ప్రభాతవార్త*

మండలంలో గాలి బీభత్సం సృష్టించింది. ప్రకృతి ప్రకోపానికి నిరుపేద రైతుకు భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. కొత్తపల్లి పొగుళ్లపల్లి గ్రామాల మధ్య ఈదురు గాలుల ధాటికి హైటెన్షన్ విద్యుత్ వైర్లు తెగిపడి చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతైంది.11 కేవీ విద్యుత్ వైర్లు గాలి ధాటికి తెగిపడటంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి పక్కనే ఉన్న బోడ రాజన్న అనే రైతుకు చెందిన



మొక్కజొన్న చేలో మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రతకు ఎండిపోయిన ఆకులు, దానికి గాలులు తోడవడంతో మంటలు క్షణాల్లో తోటంతా వ్యాపించాయి. సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. కళ్లముందే పంట తగలబడుతుండటంతో రైతు రాజన్న, గ్రామస్థులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసిన పంట కోతకొచ్చే సమయంలో ఇలా అగ్నిపాలవ్వడంతో రైతు రాజన్న కన్నీరుమున్నీర వుతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టానని, ఇప్పుడు చేతిలో చిల్లిగవ్వ లేదని, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి తనను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయ్యేనా?

## నిధులు కొరతతో అసంపూర్తి పూర్తి పనులు

*కారేపల్లి మే 10 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 23 పంచాయతీలకు శాశ్వత కార్యాలయాలు ఉన్నాయి. పారంభ మైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 2022 23 సంవత్సరంలో 16 గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. వాటిలోబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు. అయితే గుట్ట కింద గుంపు గాదపాడు మోట్లగూడెం కార్యాలయాలు ఫినిషింగ్ స్టేజ్ లో ఉండగా చిన్నమడెం పల్లి గుంపల్లిగూడెం రావోజి తండా ఎర్రబోడు రూఫ్ లేయిడ్ పూర్తయ్యాయి. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూఫ్ లెవెల్ పూర్తయ్యాయి. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగళ్ తండా గ్రామపంచాయతీ అన్న నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అధ్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై సింగరేణి మండలం లో బుధవారం ఐటీడీఏ పీవో పర్యటించగా అసంపూర్తి కార్యాలయాల విషయమై ప్రస్తావించగా స్థానిక సంస్థలకు సంబంధించి రెండు సంవత్సరాలుగా పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిధులు విడుదల కావడంలో జాప్యమైందన్నారు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయని మార్చి నెల ఆఖరి వరకు నిధులు విడుదల అవుతాయని తెలిపారు.కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది.



# చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి

*కొత్తగూడ, మే 10, ప్రభాతవార్త*

చేప!!లవేటకు వెళ్లి మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన వజ్జ స్వామి (30) సంవత్సరాలు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారము శనివారం సాయంత్రం చేపల వేటకు వెళ్లిన స్వామికి ఫిట్స్ రావడంతో చెరువులో పడి మృతి చెందాడని, అతనికి భార్య నిరోషా, కుమారుడు చరణ్, లాస్య ఉన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

# మోతుకూరికి నివాళులు

*గూడూరు, మే 10, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన విద్యావేత్త మోతుకూరి దేవేందర్ రావు 5వ వర్ధంతిని ఆదివారం ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని దేవేందర్రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన కుమారుడు నితిన్ చంద్ర తండ్రి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిటిసి సి.ఐ. కాశిరామ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, మోతుకూరి వేణు, బి ఆర్ స్ మండల ఉపాధ్యక్షుడు బెజ్జం రమేష్, కాయితోజు దేవేందరచారి, శ్రీరాముల కొండయ్య, మోతుకూరి భాస్కర్ పాల్గొని నివాళులర్పించారు.



# నేడు చలో ఇల్లెందును జయప్రదం చేయండి..

## దేశవ్యాప్తంగా శక్తివంతమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మిద్దాం

## భారత్అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకించండి

## అఖిలభారత ఐక్య రైతు సంఘం

## ఆల్ ఇండియా ప్రథమ మహాసభ విజయవంతం చేద్దాం.

## ఆశ అప్పారావు

*కొణిజర్ల మే 10ప్రభాత వార్త :*

భారతదేశంలో కోట్ల మంది అన్నదాతలు, రైతు కూలీలు, శ్రమజీవుల రెక్కల కష్టంపై.. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న అతి సంపన్న అనుకూల విధానాలు ..బతుకు జీవులను తీవ్ర సంక్షోభంలో నెట్టడంతో, దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు అన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలో పెద్దగోపతి, పెద్దమునగాల,కొణిజర్ల పల్లిపాడు, సింగరాయపాలెం తీగల బంజర,గుబ్బగుర్తి రామనరసయ్య నగర్, గద్దలగూడెం,అంజనాపురం, గ్రామాలలో కరపత్రాలు విస్తృతంగా పంచుతూ ప్రచారం చేశారు. నేటి నుండి , 12, 13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని . ఆయన పిలుపునిచ్చారు.మూడు కార్పొరేట్ అనుకూల సాగు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక పోరాటంలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఒక శక్తివంతమైన వేదికగా ఉద్భవించిందని,వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కోసం సమగ్ర చట్టాలను చేయాలని రైతులను, మధ్యతరగతి రైతులు అందుకోవాలని. సవరించిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని. పాత చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు మేడికొండలరావు కోయడ లక్ష్మీ ్మనారాయణ,తడకమళ్ళ వెంకన్న, గుగులోత్ శివ,గండికోట బాబు, గోగుల వెంకన్న,ఆలకుంట వెంకన్న,సోములు కృష్ణ,లక్ష ్మణ్, శంకర్,ఉపేందర్,కొండలు, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడులు దేశ కార్మిక వర్గానికి మరణగంట

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కార్మిక వ్యతిరేక కోడ్ల ప్రతులు దహనం



**మే 10, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:నాలుగు కార్మిక లేబర్ కోడ్లు దేశ కార్మిక వర్గానికి మరణగంట అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్ల నిబంధనలను నోటిఫై చేసిన నేపథ్యంలో ఆదివారం సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ లోని అశోక జంక్షన్ లో గెజిట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, లేబర్ కోడులను రద్దు చేయాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ. ఈ కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం 2020లోనే పార్లమెంటులో ఆమోదింపజేసిందని, దేశవ్యాప్తంగా జరిగిన భారీ నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ కార్మిక కోడ్లను అమలు చేయకుండా తాత్కాలికంగా విరమించుకుందని విమర్శించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అనంతరం బీజేపీ ప్రభుత్వం కార్మిక కోడ్లను అమలులోకి తెచ్చిందని అన్నారు. ఇప్పుడు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఈ నిబంధనలను నోటిఫై చేసిందని విమర్శించారు. ఈ లేబరకోడ్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరుగు తున్న కార్మిక ఆందోళనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంలో భాగంగానే ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య.. మాట్లాడుతూ ఈ కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతాయని, ఈ కోడ్ల అమలుకు దేశ కార్మికులు అనుమతించబోరని స్పష్టం చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ అవుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల సంక్షేమం కోసం కాదని, కార్పొరేట్ సంస్థలకు భారత కార్మిక వర్గం శ్రమను దోపిడీ చేసేందుకేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బరుపట్ల మహేష్, కోటేశ్వర్, యాస బాబు, మున్నంగి రఘు, ఎర్ర నరేష్, యాకుబ్, బొంకురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ఏప్రిల్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2409/90 మెర్జ్ 1068/13 రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ నివేదిక సమర్పించారు. అనంతరం పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశానికి రాష్ట్ర గౌరవ సలహాదారులు ఎం.థామస్ రావు, పి. సుభాష్ , కత్తుల యాదయ్య, పద్మ రావు, బుద్ధ విశాల్ , సుద్దాల సురేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, రాష్ట్ర కోశాధికారి లాలయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి లలిత, తదితరులు ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి పూర్తి కమిటీని నియామకం చేస్తూ కొన్ని కీలక తీర్మానాలు చేయడం జరిగింది అని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ అన్నారు. తీర్మానాలలో ప్రధానంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కు సంబంధించి సంఘానికి వ్యతిరేకమైనటువంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నటువంటి వారిని సంఘం యొక్క కార్యకలాపాల బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటన చేయడం జరిగింది, రాష్ట్ర కమిటీ లో సుమారుగా 30 మంది రాష్ట్ర కమిటీ కి సభ్యులను చేర్చుతూ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది అని అన్నారు. తక్షణ నిర్ణయంలో భాగంగా రాష్ట్ర చైర్మన్ గా మునిరాములు నాయక్ , డిప్యూటీ జనరల్ సెక్రటరి ( అడ్మినిస్ట్రేషన్ ) గా గడ్డం తిరుపతి, ముత్పురి ఆనంద్ లు ఉపాధ్యక్షులుగా, కరికే సత్యనారాయణ ల ను నియమిస్తూ పూర్వము ఉన్న రాష్ట్ర నాయకులను యధావిధిగా కొనసాగించాలని నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు బాధ్యతలను వెలువరుస్తామని రాష్ట్ర కమిటీ నిర్ణ యాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి జోనల్ నాయకులు యు ఆర్ కృష్ణా, భాస్కర్, శేషయ్య, రీజినల్ అధ్యక్షులు, రీజియన్ కార్యదర్శి ల మరియు జోనల్ కమిటీల ఏకాగ్రాయం తో రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నరసింహ, భాస్కర్, భట్టు స్వామి, కొమురయ్య, సివి రావు, రీజినల్ నాయకులు దొంత రాజయ్య, కొత్త నాగయ్య, ఖమ్మం నాగయ్య, ఆదిలాబాద్ భీమ్ రావు, మహబూబ్నగర్ నరసింహ, చంద్రయ్య, సికింద్రాబాద్, హైదరాబాద్ రీజియన్ నుండి జంగయ్య, రామచంద్రం, బాలేశ్వర్, విజయ్ కృష్ణ, వెంకటేష్, నరసింహ, నరసింహ రావు మరియు రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు అని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ అన్నారు

# తనయ చిల్డ్రన్స్ ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మే10, (ప్రభాతవార్త ), సుబేదారి**



:హన్మకొండ జిల్లా కేంద్రంలోని జులైవాడ పోస్టల్ కాలనీలో ముస్లిం పిల్లలకు ఆదివారం సుబేదారి ఎక్సైజ్ కాలనీలో ఇటీవలే ప్రారంభమైన తనయ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రసజ్ఞ రెడ్డి 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రసజ్ఞ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం చేయవద్దని సూచించారు. ప్రతీఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ రసజ్ఞ రెడ్డిని మత పెద్దలు మహిళలు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తనయ చిల్డ్రన్ హాస్పిటల్స్ సిబ్బంది సమీరా, నిషత్,, అర్ఫా, మహీన్, అస్మా,పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని శుభకార్యాలలో పాల్గొన్న టిపిసిసి ఉపఅధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త మే 10హన్మకొండ,**



రాయపర్తి, పెద్దవంగర మండలాల్లో జరిగిన పలు వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, గట్టికల్ గ్రామ సర్పంచ్ చెవ్వ కాశీనాథం, రెంటాల గోవర్ధన్ రెడ్డి, రాయపర్తి యూత్ ప్రెసిడెంట్ పీరని ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్పొరేటర్లను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన అరూరి.రమేష్

**కాజిపేట్ మండల్ మే10(ప్రభాతవార్త**



)వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ కార్పొరేటర్ లావుడ్య,రవి నాయక్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాలసరోజన,కరుణాకర్ 55వ డివిజన్ కార్పొరేటర్,జక్కుల.రజిత,వెంకటేశ్వర్లు 56వ డివిజన్ కార్పొరేటర్, సిరంగి. సునీల్,64 వ డివిజన్ కార్పొరేటర్, అవాల.రాధికా రెడ్డి,65వ డివిజన్ కార్పొరేటర్,గూగులోతు.దివ్యరాణి రాజు నాయక్,కార్పొరేటర్లుగా ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి.రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల, విలీన గ్రామాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఎంతగానో కృషి చేశారని, రానున్న కాలంలో పదవితో సంబంధం లేకుండా ప్రజా సేవలో నిరంతరం కృషి చేయాలని, వారి కష్టసుఖాలలో ఎల్లప్పుడు భాగస్వామ్యమై ఉంటానని హామీ ఇచ్చారు.